# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం । 4 । డిసెంబర్ । 2024 । పేజీలు : 22




**ఫోన్ పోతే సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి**

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2 లో





# లైట్ తీస్కో వద్దు....

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 03,

చలి కాలం మొదలైంది. పొగ మంచు కూడా కమ్ముకుంటుందని పొగ మంచుతో రహదారి భద్రతకు ముప్పు ఉంటుందని వాహనాలను జాగ్ర త్తగా నడపాలని వాహనదారులు లైట్ తీస్కోవద్దని అధికారులు సూచిస్తున్నారు. చలికాలం లో పొగ మంచు కారణంగా రహదారుల పై ప్రయాణం ఇబ్బంది కరంగా మారుతుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. మంచు కారణంగా ఎదుటి వాహనాలు కనిపించక వాహనాలు ఢీ కొట్టుకోవటం, రోడ్డు సరిగా కనిపించక వాహనాలు దారి తప్పడం జరుగుతున్నాయి. ఉదయం పూట పొగ మంచు కురిసే వేళలో సరైన జాగ్రత్తలు పాటించకుండా వాహనాలు నడపడంతో తెల్లవారు జామున ఎక్కువ ప్రమాదా లు చోటు చేసుకుంటున్నట్లు రహదారి భద్రతా నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు మూడు నెలల పాటు చలి తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. ఈ క్రమం లో హైవేల పై వాహనాలను నడిపే టప్పుడు రోడ్డు **మిగతా 2లో..**

**పొగ మంచుతో రహదారి భద్రత కు ముప్పు**

**హైవేల పై తస్మాత్ జాగ్రత్త**

**హెడ్ లైట్లు, వెనక లైట్లు వేసుకొని వెళ్లండి**

## వరంగల్ లో రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి హత్య



2 లో

## సూర్య కథనానికి స్పందన

### సాంఘిక సంక్షేమ శాఖ (ఎస్సీ) వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా అధికారులు

మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన

భయభ్రాంతులకు గురిచేసిన వాచ్ మెన్ పై చర్యలు తీసుకుంటాం: సోషల్ వెల్ఫేర్ డిడి సునీత

2 లో





## కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదు

ఒక్కొక్కటిగా ప్రజలకు సంక్షేమాలు... తెలంగాణను తెర్లు చేసిన ఘనత కేసీఆర్ ది

నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది బిఆర్ఎస్

గత పాలనకు భిన్నంగా ప్రజా పాలన

త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన

సంక్రాంతి తర్వాత ఇందిరమ్మ ఇండ్లు

- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్

7 లో

## ఫోన్ పోతే సిఇఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని... తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనం కు సంబందించి హనుమకొండ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ. ఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్ సతీష్, హోమ్ గార్డ్ అశోక్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## వరంగల్ లో రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి హత్య

వరంగల్ , డిసెంబర్ 0 3, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ నగరంలోని రంగంపేటలో హత్య మంగళవారం కళకళా సృష్టించింది. మృతుడు హనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన వెలుగట్టి రాజా మోహన్(62) గా బావిస్తున్నారు. ఆయనను ఏపీ36 క్యూ 1546 కార్ లో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి తాళ్లతో కట్టేసిన వ్యక్తులు ఆ తరువాత కారును వదిలి పరారయ్యారు. విషయము తెలుసుకున్న పోలీసులు క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కాగా నగరంలో ఈ హత్య కలకలం రేపుతున్నది. హత్య విషయమై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# లైటే తీస్కో వద్దు

మొదటి పేజీ తరువాయి..

భద్రతా నిబంధనలను పాటించాలని నిపు ణులు సూచిస్తున్నారు.

మంచు తో రహదారితో...

రోడ్డు ప్రమదాలు బెంబేలెత్తిస్తున్నాయి. నిత్యం ఎక్కడో ఒక చోట రహదారులు రక్త మోడు తున్నాయి. నగర శివారు ప్రాంతాల్లో , ప్రత్యేకంగా హైవేల పై ప్రమదాలు జరిగాయి. ఉదయం పూట మంచు కురిసే వేళలో సరైన జాగ్రత్త లు పాటించకుండా వాహనాలు నడపడంతోనే తెల్లవారు జామున ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంచు తో రహదారి భద్రత కు ముప్పు అని హైవేలపై జాగ్రత్త నడపాలని నిపుణులు వాహనదారులకు సూచిస్తున్నారు. దట్టమైన పొగ మంచు కమ్ముకొని ఉన్న సమయం లో వాహనాలను నడిపేటప్పుడు కచ్చి తంగా హెడ్ లైట్ లు వెలుగుతూనే ఉండాలన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఎదురుగా వచ్చే వాహనాలు ఢీ కొనే ప్రమాదం ఉంది. ప్రధాన రహదారుల పై డివైడర్ల వల్ల ఎదురెదురు వాహనాలు ఢీ కొనే అవకాశం తక్కువగా ఉండొచ్చు. కానీ సరైన వెలు తురు లేకపోవడం వల్ల డివైడర్లే మృత్యు ఘంటికలు మోగించే ప్రమాదం ఉంది. పొగ మంచు కమ్ముకొని ఉన్నప్పుడు లైట్లు అర్పినా , కాంతి తక్కువగా ఉన్నా డివైడర్ల ను గుర్తించడం కష్టమవుతోంది.

### హెడ్ లైట్లు, వెనక లైట్లు వేసుకొని...

రోడ్డు పక్కన బండి నిలి పి ఉంచినప్పుడు హెడ్ లైట్ లతో పాటు వెనుక లైట్లు కూడా వెలు గుతూ ఉండాలి. దీనివల్ల ఇతర వాహనాల రాకపో కలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. నిలిపి ఉంచిన వాహనం ఉనికిని ఈజీ గా గుర్తిం చేందుకు అవకాశం లభిస్తుంది. దీంతో ప్రమాదాలను నివా రించ వచ్చు. వాహనం చుట్టూ రేడియం టేప్ తప్పని సరి . దీని వల్ల మంచు కురిసే సమయంలోనూ వాహనం ఉనికి తెలుస్తుంది. చాలా వరకు వాహనదారులు ఈ చిన్న నిబంధనను పాటంచ కపోవడం తోనూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

## సూర్య కథనానికి స్పందన

### సాంఘిక సంక్షేమ శాఖ (ఎస్సీ) వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా అధికారులు

### మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన

### భయభ్రాంతులకు గురిచేసిన వాచ్ మెన్ పై చర్యలు తీసుకుంటాం: సోషల్ వెల్ఫేర్ డిడి సునీత






కాటారం , డిసెంబర్ 03, మేజర్ సూర్య న్యూస్:నైట్ వాచ్ మెన్ అర్ధరాత్రి వింత ప్రవర్తన అని శీర్షికన సోమవారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి జిల్లా అధికారులు వెంటనే స్పందించారు. వసతి గృహంలో జరిగిన సంఘటనలపై సోషల్ వెల్ఫేర్ డిడి సునీత విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ మౌనిక చేత విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఫుడ్ పాయిజన్ కాలేదని తెలిపారు, కొంతమంది విద్యార్థులకు జ్వరం, జలుబు ఉందని అన్నారు..నైట్ వాచ్మెన్ రాత్రి సమయంలో మూఢనమ్మకాలతో దేవుడు వచ్చినట్టు విద్యార్థులతో వ్యవహరించడంతో పాత రేగుల గూడెం కి చెందిన మారుపాక వైష్ణవిక భయంతో ఇబ్బందులు పడ్డట్లు తమ దృష్టికి వచ్చిందని, మిగతా విద్యార్థులకు ఎలాంటి ప్రాబ్లం లేదని తెలిపారు. ఫుడ్ పాయిజన్ అలాంటిదేమీ లేదని విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసిన నైట్ వాచ్ మెన్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.అనంతరం మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మూఢనమ్మకాలను నమ్మరాదని, ప్రతి ఒక్కరూ గుర్తించి శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. సైద్ధాంతిక, భౌతిక, విజ్ఞాన శాస్త్ర అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళితే మానవ జీవితం సుఖమయం అవుతుందన్నారు. సామాజిక పురోగతి జరగాలంటే సైన్స్ పట్ల నమ్మకం ఉండాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డాక్టర్ మంతెన మౌనిక, కళాశాల ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటాం

### ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా సంప్రదించ వచ్చు

### కార్యకర్తలకు, నాయకులకు ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు







వరంగల్ టౌన్, డిసెంబర్ 03, మేజర్య న్యూస్ సూర్య: ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటిలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను , వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడు ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని తెలిపారు. కార్యకర్తలకు, నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని కొండా మురళీధర్ రావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ నాయకులు



కన్నాయిగూడెం, డిసెంబర్ 03(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల అనారోగ్య కారణాలతో మరణిం చిన పురేళ్ల వరలక్ష్మి కుటుంబాన్ని మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి వెళ్లి ఆమె కుటుంబాన్ని పరామర్శించి పెద్ద కర్మ ఖర్చుల నిమిత్తం 6వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. అనంతరం సుబ్బుల సమ్మయ్య మాట్లాడుతూ మీ కుటుంబానికి ఎటువంటి కష్టం వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు బండి రవీందర్, సుగ్గుల సుధాకర్, సుగ్గుల భాస్కర్, సుగ్గుల ప్రమోదర్, చిట్యాల రాజు, సుగ్గుల రాజు, సుగ్గుల మహేష్, నాగులపల్లి సరబాబు, ఇందూరి నరేష్, మండపు అంకుమల్లు, గోస్కుల సమ్మయ్య, పురేళ్ల చంటి, రాంశెట్టి రాజు, కొక్కెరెక్కల మహేందర్, తల్లాడి సారయ్య, కొక్కెరెక్కల సమ్మయ్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ



గణపురం రూరల్, డిసెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్న 2004-05 సంవత్సరం పూర్వ విద్యార్థులు రూ. 10 వేలతో స్కాట్ బ్యాండ్, సైన్స్ ల్యాబ్ ర్యాక్స్ లను మంగళవారం పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న బడి ఋణం తీర్చుకోవాలనే సంకల్పంతో తమవంతుగా చేయూతని అందించామన్నారు. చదువుకున్న పాఠశాలకు గుర్తుంచుకుని స్కాట్ బ్యాండ్, ర్యాకులు వితరణ చేయడం అభినందనీయమని హెచ్ఎం దేసు సతీష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు దూలం కుమారస్వామి, పూర్వ విద్యార్థులు ముత్యాల రమేష్, గుంటి నరేష్, జీడి రాజ్ కుమార్, ఎర్రగొల్ల రాజు, గండు మహేందర్, రాచకొండ ప్రకాశ్, మోరె కుమార్, దేవేందర్, దబ్బెట రమేష్, పసుల సతీష్, మొగిలి, పున్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నెక్కొండలో వికలాంగుల దినోత్సవ వేడుకలు



నెక్కొండ డిసెంబర్ 3:నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సంకల్ప వికలాంగుల మండల సమైక్య ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమైక్య అధ్యక్షురాలు పొన్నాల విజయ, ప్రధాన కార్యదర్శి కొత్వాల . రమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసారు .ఈ కార్యక్రమానికి వెలుగు ఏపీఎం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ప్రభుత్వం వికలాంగులకు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైకల్యం అనేది శరీరానికి కానీ మనసుకు కాదన్నారు. వికలాంగులు ఆత్మస్థైర్యంతో ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి సాధించాలని కోరారు. . ఈ కార్యక్రమంలో సిఏలు మహేందర్ రెడ్డి, వెంకటేష్,అనంతల వీరేష్, శ్వేత పాల్గొన్నారు .

## ప్రజల ఆరోగ్య పరిరక్షణే

# రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ప్రజా పాలన విజోత్సవం సందర్భంగా 2కె రన్**

**పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు**

**కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరే**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 03 మేజర్ న్యూస్:ప్రజల ఆరోగ్య పరిరక్షణే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం నుండి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం మెయిన్ రోడ్డు వరకు 2 కే రన్ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో 65 మంది మున్సిపల్ కార్మికులకు ప్రత్యేకంగాఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని




తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా జిల్లాలో ప్రజాపాలన... ప్రజా విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కు ఈ 2 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు జిల్లాలో మరింతగా నిర్వహించి, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చి నట్లు తెలిపారు. మొదట ఎమ్మెల్యే, కలెక్టర్ ఎస్పీలు, వైద్య పరీక్షలు చేయించుకున్నారు మున్సిపాలిటీలో 65 మంది పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వారందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మా ట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, ఫిట్నెస్పై అవగాహన పెంచడం కోసం 2 కే రన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యం ముఖ్యమని ప్రజలకు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పరిరక్షణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, పట్టణ ప్రజలు, యువతి, యువకులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి పరుపాటి చేయూత

రాయపర్తి, డిసెంబర్ 3(మేజర్ న్యూస్ సూర్య ): మండలంలోని మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జలగం లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం మృతుని కుటుంబానికి 50 కేజీ ల బియ్యం,నిత్యవసర వస్తువులను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందజేసి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గూడెల్లి వెంకటయ్య, భైరు యాకయ్య, గబ్బేట యాకయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి, చిర్ర దర్గయ్య, గాడిపెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



చిట్యాల, డిసెంబర్ 3 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భవిత సెంటర్ (ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ మంద మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మండల విద్యాశాఖ అధికారి కొడపాక రఘుపతి ముఖ్యాతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ వైకల్యాలు గల దివ్యాంగుల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగులు పట్ల ప్రేమ, అనురాగం, శ్రద్ధ, ప్రోత్సాహం ఉంచాలని అన్నారు. విద్యార్థులు అవయవ లోపాన్ని మరచి, స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీరాం రఘుపతి, పిడి సాంబమూర్తి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి సదయ్య, స్పెషల్ ఎడ్యుకేటర్ రాజేష్, కళావతి, విద్యార్థుల పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య:అవినీతి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక శాఖ రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతిని నిర్మూలిద్దాం-దేశాన్ని అభివృద్ధి చేద్దామని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. లంచం ఇవ్వవ్వొద్దని, ఎవరైనా లంచం అడిగిన పక్షంలో అవినీతి నిరోధక శాఖ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కొరకు కరపత్రాలు అంటిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా లంచం అడిగిన సందర్భంలో ఎలాంటి సందేహం లేకుండా నిష్పక్షపాతంగా తక్షణమే స్పందించి అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. టోల్ ఫ్రీ నంబర్ 1064 తో పాటు ఈ దిగువ తెలిపిన నంబర్లు కు ఏ సమయంలో నైనా కాల్ చేయాలని ఆయన సూచించారు.రాష్ట్ర ప్రధాన కార్యాలయం, హైదరాబాద్:ఫోన్: 9154388989, 040-23251555 వాట్సప్: 9440446106.వరంగల్ రేంజ్:ఫోన్:9154388912,0870-2577510.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,అవినీతి నిరోధక శాఖ సిఐ రాజు, జిల్లా అధికారులు డిఆర్డీఓ నరేష్,అవినాష్, విజయ భాస్కర్, సంజీవరావు, శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




జనగామ అర్బన్, డిసెంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ఏసీబీ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కరపత్రము, పోస్టర్స్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా లంచం అడిగితే ఇవ్వకూడదని , ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా మీ పని చేయుటకు లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఏసీబీ ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఏవో మన్సూర్ పాల్గొన్నారు.




# రెసిడెన్షియల్ పాఠశాల్లో ఆకస్మిక తనిఖీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్3,మేజర్ న్యూస్(సూర్య):సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల్లో మంగళవారం రాష్ట్ర విద్య కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు ను ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్య కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు ను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. అనంతరం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ హై స్కూల్ లో పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి వసతి గృహంలో అందుతున్న సేవలు, చదువు, వసతుల వివరాల పిల్లలను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహం లోని డైనింగ్ హాల్, స్టడీ రూమ్, వంటగది, తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు. వారి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి మహబూబాబాద్ కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదా నాయక్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఆర్ సి ఓ లు, సంబంధిత ప్రిన్సిపల్, వార్డెన్లు తదితరులు ఉన్నారు.









## విద్యుత్ ఉచ్చులు బిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 03 మేజర్ న్యూస్: జిల్లాలోనీ అడవుల్లో వన్య ప్రాణుల కోసం, పంట పొలాల రక్షణ నెపంతో పంట చుట్టూ విద్యుత్తు వైర్లు అమర్చితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. మంగళవారం విద్యుత్ ఉచ్చులు, ప్రమాదాలపై ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ ఉచ్చుల వల్ల మనుషులకు జంతువులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం, మరి కొంత మంది వన్యప్రాణులను వేటాడటం కొసం కరెంట్ తీగలను ఉచ్చులుగా అమరుస్తున్నారని, దీంతో గతంలో కాటారం అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఆడే ప్రవీణ్ చనిపోయారని, 4 రోజుల క్రితం భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామ శివారులో తన వ్యవసాయ భూమి వద్దకు వెళుతుండగా అడవి పందుల కోసం పెట్టిన విద్యుత్ తీగల వల్ల అదే గ్రామానికి చెందిన మేకల రవి మృతి చెందాడని జిల్లాలో ఇటువంటి ఘటనలు జరిగిన నేపథ్యం లో రైతులు పంట రక్షణ కొసం తమ పొలాల వద్ద కరెంట్ తీగలు పెట్టకూడదని, దీని కొసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చితే, ఉపేక్షిం చేది లేదని, నిందితులపై కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. ఎవరైనా కరెంటు వైర్లతో ఉచ్చులు అమర్చితే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## వరంగల్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



వరంగల్ టౌన్, డిసెంబర్ 0 3, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద తనిఖీ చేశారు. కార్యాలయాన్ని మొత్తం కలియ తిరుగుతూ సిబ్బందితో మాట్లాడారు. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వివరాలతో పాటు వారు ఏ ఏ విధులు నిర్వర్తిస్తున్నారని తహసీల్దార్ ఇక్బాల్ తో అడిగి తెలుసుకున్నారు.భద్రపరిచిన రికార్డులు, వీడియో కాన్ఫరెన్స్, రిజిస్ట్రేషన్ గదులను పరిశీలించారు. రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ధరణి ప్రక్రియ సక్రమంగా జరపాలన్నారు. అనంతరం కార్యాలయం ఆవరణలో ఉన్న ఆదార్ కేంద్రంను, పరిశీలించారు. వివిధ పనుల కోసం కార్యాలయంనకు వచ్చిన ప్రజలను నేరుగా కలిసిన కలెక్టర్,మండల కార్యాలయం సిబ్బంది పనితీరు గురించి అడుగగా, ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చింది. కార్యాలయం ఆవరణలో యేండ్ల క్రితం నుండి ఉన్న చెట్లను వాటి వివరాలు తెలుసుకున్నారు. ఆఫీసులోకి వచ్చే ప్రజల వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ జరిగేలా చూడాలని, అలాగే కార్యాలయం చుట్టూ ఉన్న చెత్త చెదారం తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్, డిప్యూటీ తహసీల్దార్ సుమన్, ఏఎస్ఓ వెంకన్న, ఆర్ ఐ లు కృష్ణమూర్తి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలి







### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నెల్లికుదురు డిసెంబర్ 3 మేజర్ న్యూస్(సూర్య) ధాన్యంకొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్అన్నారు.మంగళవారం మండలం లోని ఎర్రబెల్లి గూడెం,మునిగలవీడు,నెల్లికుదురు ఐకెపి సెంటర్ల,పి ఎస్ సి ఎస్ సెంటర్లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్అద్వైత్ కుమార్ సింగ్ తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోవాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొనిటార్పాలిన్లు ఏర్పాటు చేయాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని,కోనుగోలు చేసిన ధాన్యంవివరాలు,రైతుల వివరాలనుఓపిఎంఎస్ లో నమోదు చేయాలని అన్నారు.వర్షాలు పడే సూచనలు ఎక్కువగా ఉన్నందున కొనుగోలు కేంద్ర నిర్వాహకులు చర్యలు చేపట్టాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్నడైట్ వివరాలుఅడిగి తెలుసుకున్నారు.పౌష్టిక విలువలు కలిగినఆహారాన్ని పిల్లలకు అందించాలనిఅన్నారు. తమ పరిధిలోనే మామ్, సామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్వాడి కేంద్రాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కే.రాజు, ఎంపీ ఓ పద్మ,మండలవ్యవసాయ అధికారిని యాస్మీన్, పిఎసిఎస్ చైర్మన్ పొనుగోటిదేవేందర్రావు, సీఈవో సుభాష్, మునిగలవీడు ఏఈవో ఏ.ప్రతిభ, ఎర్రబెల్లిగూడెంఏఈఓ చందన,ఐకెపి ఇన్చార్జ కవిత తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులుగా పుట్టడం లోపం కాదు అదృష్టం

### దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం వైకల్య లక్షణాలు 5 నుంచి 21కి పెంపు

### జిల్లాలో ప్రజావాణిలో దివ్యాంగులకు 12:30 నుంచి 1 వరకు సమయం కేటాయింపు

### దివ్యాంగుల కోసం స్పెషల్ ఎంప్లాయ్మెంట్ డ్రైవ్ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, డిసెంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: దివ్యాంగులుగా పుట్టడం లోపం కాదని అదృష్టం అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సిద్దిపేట రోడ్డులో గల ఓం సాయి గార్డెన్స్ లో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమునతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి, వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి ఉంటూ వైకల్యాన్ని పారద్రోలాలి అనే థీమ్ తో 2024 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగులుగా పుట్టడం అనేది లోపం కాదు.. అదృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వం వైకల్యం అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చిందని, దివ్యాంగులందరూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని, పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎటువంటి పొరపాట్లు లేకుండా దివ్యాంగులైన ఉద్యోగులు ఎంతో ఉత్తమంగా పనిచేశారని తెలిపారు.వారి సామర్థ్యాలను కలెక్టర్ అభినందించారు. వచ్చే ఎన్నికల్లో కూడా వారి సేవలను వినియోగించు కోవాలన్నారు. పారాలింపిక్స్ లో తెలంగాణ కి చెందిన దివ్యంగులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారన్నారు . ప్రతి మూడు నెలలకోసారి కమిటీ జిల్లా స్థాయి మనటరింగ్ సమావేశాలను నిర్వహిస్తామని, ప్రజావాణిలో మొదటి ప్రాధాన్యతగా 12:30 నుంచి 1 వరకు దివ్యాంగుల కోసం కేటాయిస్తామన్నారు అన్ని మండల, తహసిల్దార్, ఆసుపత్రులు, మునిసిపల్ కార్యాలయాల్లో ర్యాంపు లను ఏర్పాటు చేస్తామని, దివ్యాంగుల సమస్యలకు అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నకిలీ పత్రాల జారీని తమ దృష్టికి తీసుక రావాలని, అలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం 5 వైకల్యాల నుంచి 21 వైకల్య లక్షణాలకు పెరిగాయని తెలిపారు.దీంతో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించి దివ్యాంగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు . మునిసిపల్ ఛైర్పర్సన్ మాట్లాడుతూ నిజమైన దివ్యాంగులకు న్యాయం జరగాలని, మహిళా శక్తి క్యాంటీన్ లలో, డ్వాక్రా గ్రూప్ లలో అవకాశం కల్పించాలని, ప్రజా సమస్యలు తెలిసిన కలెక్టర్ గా రావడం ఎంతో గర్వకారణమని జిల్లా కలెక్టర్ ను కొనియాడారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో కేజీబీవీ లింగాల ఘనపురం, కేజీబీవీ చౌడారం, బాల సదనం విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు, పిరమిడ్ విన్యాసాలు అందరినీ అలరించాయి. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవర్యాలీని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పచ్చజెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఆర్డీఏ వసంత, అదనపు డీఆర్డీఏ చంద్రశేఖర్, జిల్లాస్థాయి దివ్యాంగుల కమిటీ సభ్యులు, దివ్యాంగుల సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.







### ధాన్యం కొనుగోళ్లను సక్రమంగా నిర్వహించాలి

### జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్),డిసెంబర్ 3,మేజర్ న్యూస్(సూర్య): ధాన్యం కొనుగోళ్ళకు సక్రమంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు.జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ మంగళవారం సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్ళ రిజిస్టర్లను పరిశీలించి ఎప్పటికప్పుడు కొనుగోళ్ళ వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, వాటిని సరైన విధంగా నిర్వహించాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచించారు.అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతం, టోకెన్లు, గన్నీ బ్యాగుల గురించి ఆరా తీశారు. అదే విధంగా టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని, ధాన్యాన్ని కేంద్రంలో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకుండా, తేమ శాతం రాగానే తూకం వేసి మిల్లులకు తరలించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సజావుగా నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో అవకతవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలేపెల్లి రంజిత్ రెడ్డి, ఐకేపీ సెంటర్ నిర్వాహకులు,రైతులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులతో వసతి గృహాలకు ఇబ్బంది



నిత్యావసర వస్తువులు త్రాగునీటి సరఫరాకు తప్పని కష్టాలు

తీవ్ర ఇబ్బందులు పడుతున్న వసతి గృహాల సిబ్బంది

కస్తూర్బా గాంధీ, మోడల్ పాఠశాలలకు

నిలిచిపోయిన వాహనాల రాకపోకలు

నెల రోజులు దాటినా ఇంకా కొనసాగుతున్న పనులు

త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని స్థానికుల డిమాండ్





గణపురం, డిసెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: పాత తహసిల్దార్ కార్యాలయం సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం రోడ్డుకు మరమ్మతులు చేస్తుండడంతో సమీపంలోని మోడల్ పాఠశాల, కళాశాల, కస్తూర్బా గాంధీ వసతి గృహాలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రోడ్డు తవ్వకాలు చేపట్టి నెలరోజులు గడుస్తున్నా పనులు పూర్తి కావడం లేదు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ రోడ్డును డబుల్ బెడ్ రూమ్ ల కన్నా ఎత్తుగా ఉందని మీటర్ కు పైగా పాత రోడ్డును తవ్వి మట్టిని బయటికి తరలించారు. మట్టి లోతుగా తీయడంతో గతంలో నిర్మించిన వసతి గృహాల రోడ్లు పనికి రాకుండా పోయాయి.భారీ వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాలు కూడా లోపలికి వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వసతి గృహాలకు ప్రతిరోజు నిత్యాసర వస్తువులు త్రాగునీరు తీసుకెళ్లడం సిబ్బందికి కష్టంగా మారింది. అదేవిధంగా మధ్యాహ్న భోజన నిర్వాహకులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు. వాహనాలు కూడా చాలా దూరంగా నిలపాల్సిన పరిస్థితి ఏర్పడింది పనులు చేపట్టిన కాంట్రాక్టర్ గాని అధికారులు గానీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో నెల రోజులు గడుస్తున్నా వసతి గృహాలకు కష్టాలు తప్పడం లేదు వర్షాలు పడితే రోడ్డు ఇంకా అద్వాన్నంగా మారే పరిస్థితి కనిపిస్తుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలికంగా వసతి గృహాల కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

---



## మహబూబాబాద్ జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చుదాం

**అవినీతిని తరిమేద్దాం దేశాభ్యుదయానికి పునాదులు వేద్దాం**

**డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు**

**ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064**

**ఎవరైనా లంచం అడిగితే ఇవ్వకండి- ఏసీబీని సంప్రదించండి**

**లంచం అడిగితే సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ వరంగల్ రేంజ్ 9154388912**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 3,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక వారోత్సవాల కరపత్రము, పోస్టర్, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏసీబీ సి ఐ తో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవినీతిని తరిమేసి దేశాన్ని అభివృద్ధిపథం లో ముందుకు తీసుకెళ్తామని అన్నారు.మహబూబాబాద్ జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు ఏసీబీ అధికారులకు సహకరించాలని పిలుపుని చ్చారు. జిల్లా లో డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా లంచం అడిగితే ఇవ్వవద్దని, లంచం ఇవ్వాలని అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు లేదా వరంగల్ రేంజ్ ఏసీబీ ఫోన్ నెంబర్ 9154388912 కు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీ, ఎ.సి.బి. సి.ఐ. రాజు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జరిగిన పట్టణ దినోత్సవ విజయోత్సవాలు



### అబ్బురపర్చిన నృత్య రూపక కళా ప్రదర్శనలు

### కాళోజీ కళాక్షేత్రంలో వైభవంగా

### జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలు

హనుమకొండ ప్రతినిధి ,డిసెంబర్ 03 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో కాళోజీ కళాక్షత్రంలో పట్టణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మంగళవా రం సాయంత్రం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమా లనుగ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, కార్పొరేటర్ రావుల కోమల లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నగరంలోని మహిళలు, విద్యార్థులు, చిన్నారులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటుతూ చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, కూచిపూడి,కోలాటం, జానపద నృత్యాలు, అన్నమాచార్య సంకీర్తనలు, నృత్యగాన రీతులు వీక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అందర్నీ అబ్బురపర్చాయి. పట్టణ దినోత్సవ వేడుకల సందర్భంగా స్వయం సహాయక సభ్యులకు, వీధి వ్యాపారులకు, ఇందిరా మహిళ శక్తి నిర్వహాకులకు మొత్తం 610 మందికి 8 కోట్ల 79 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజ్ చేక్కులను. మేయర్ , కుడా చైర్మన్, కమిషనర్ అందజేశారు.విశిష్టత సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు, డి ఆర్ ఎఫ్ సిబ్బంది, అర్బన్ మలేరియా సిబ్బంది, ఉత్తమ ప్రదర్శన కనబర్చిన మెప్మా సిబ్బంది, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ నిర్వాహకులకు శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందించారు.ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శించిన విజేతలకు మేయర్ , కుడా చైర్మన్, కమిషనర్ లు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందించి సన్మానించారు. అంతకుముందు వరంగల్ జిల్లా సాంస్కృతిక సారథి కళకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజాపాలన విశిష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో కాళోజీ కళాక్షేత్రం సందడిగా మారింది. కార్యక్రమంలోబల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర , హన్మకొండ డిఆర్ ఓ గణేష్, డిఆర్డీఓ శ్రీను, బల్దియా అన్ని శాఖల వింగ్ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది పలువురు కళాకారులు, కళాభిమానులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదు



మరిపెడ,డిసెంబర్ 03,మేజర్ న్యూస్(సూర్య):బీఆర్ఎస్ అప్పుల ఊబిలో నెట్టేసిన రాష్ట్రాన్ని,ప్రజలపై వేసిన రుణ భారాన్ని మోస్తూ.. మరోమారు ప్రజలపై ఏమాత్రం భారం వేయకుండా..ఎలాంటి ఛార్జీలు పెంచకుండా పథకాలను ఒక్కొక్కటిగా ప్రజలకు చేరవేస్తూ.. సకల జనులు మెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రు నాయక్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం త్యాగాల పునాదులపై ఏర్పడిన ప్రభుత్వమని, గాంధీ కుటుంబం చేసిన ఎన్నో త్యాగాల ఫలితంగా నేడు దేశంలో సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కాంగ్రెస్ ఏడాది విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్మికుల సన్మాన కార్యక్రమం,హెల్త్ క్యాంప్ నకు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. తొలుత కార్మికులకు హెల్త్ చెకప్ చేసి, నిత్యవసారలు అందజేశారు. అనంతరం మున్సిపాలిటీ కార్మికులను సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లుగా ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా అన్ని సామాజిక వర్గాలను వంచించారన్నారు.నిధులు మొత్తం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరాలకు కేటాయించి రాష్ట్రాన్ని మొత్తం అప్పుల పాలు చేశారన్నారు.కనీసం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు కూడా చెల్లించలేనది స్థితిలో తెలంగాణను తెర్లు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఫాంహౌస్ పాలనలో అన్ని వర్గాల వారు నిరంకుశత్వానికి లోనైన తరుణంలో ప్రభుత్వం మారాలని,మార్పుతోనే ప్రజాస్వామ్య పాలన కోసం, రాజ్యాంగ బద్ధమైన రాష్ట్రం కోసం ప్రజలు ఇచ్చిన మహత్తర తీర్పుకు నేటితో ఏడాది పూర్తైందని గుర్తు చేశారు.గత పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాల ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించారన్నారు.

**విద్య వైద్యానికి సముచిత ప్రాధాన్యం..**

ప్రభుత్వం ఏర్పాటైన రెండు రోజుల్లోనే మహిళా లోకం కోసం ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించామన్నారు. అధిక ధరలతో కుదేలవుతున్న పేదలకు ఆసరాగా నిలిచేందుకు 200యూనిట్ల వరకు ఉచిత కరెంటు, వంటింటి గుదిబండగా మారిన గ్యాస్ సిలిండర్ ను సబ్సీడి కింద రూ.500లకే అందించి పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనందించామన్నారు. అంతే కాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ నిర్వీర్యం చేస్తే..కాంగ్రెస్ ప్రజా పాలనలో రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు పెంచి మరిన్ని జబ్బులకు వైద్యం చేయించుకునేలా చేసి పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించామన్నారు.గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు జీతం కోసం నెలాఖరు వరకు వేచి చూడాల్సి వచ్చేదని,కానీ కాంగ్రెస్ పాలన ఏర్పాటై య్యాక ప్రతి నెల 5వతేదీ లోపే జీతాలు చెల్లిస్తున్నామన్నారు.ఒక్క ప్రభుత్వ ఉద్యోగులకే కాదు గ్రామపంచాయతీ ఉద్యోగులను సైతం బీఆర్ఎస్ పాలన అప్పుల పాలు చేసిందని కానీ నేటి మన పాలనలో అందరికి సమయానికి జీతాలు అందిస్తున్నామన్నారు. సీఎంఆర్ఎఫ్ అందజేతలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు.

**రైతులకు వెన్నుదన్నుగా నిలిచాం..**

ప్రజా ఆశీర్వాదంతో ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగిస్తూ దేశంలోనే కనివినీ ఎరుగని రీతిలో రైతులను రుణ విముక్తులను చేశామన్నారు.ఆర్థిక నష్టంలో ఉండటంతో కాస్తా ఆలస్యమైనా దాదాపు 21లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామన్నారు. అంతే కాకుండా కౌలు రైతులను కాపాడుకోవటానికి భూ యజమానితో పాటుగా కౌలు రైతులకు ఆదెరువుగా నిలిచేందుకు సన్నాలకు రూ.500లు బోనస్ ప్రకటించి,కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన వారం రోజుల్లోనే వారి ఖాతాల్లో నగదు వేయటం జరుగుతోందన్నారు. అప్పులున్నా ఆగని పథకాలు..రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా పథకాలు నడిపేందుకు ఇబ్బందులు ఉన్నా ప్రజలపై భారం మోపకూడదన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్న దాంట్లోనే ఒక్కొక్కటిగా పథకాలు అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమం అందిస్తున్నామన్నారు.గత పాలకులు చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం ఏడాదిలో రూ.64వేల కోట్లు వడ్డీలే కట్టిందన్నారు.ఇక సంక్షేమాలకు మరో రూ.67వేల కోట్లు ఏడాదిలో ప్రజలకు అందించామన్నారు. రానున్న ఏడాదిలో సంక్రాంతి తర్వాత ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పట్టాలెక్కిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని,ఒక్కొక్కటిగా దఫాల వారీగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందన్నారు.

**నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా..**

ఇప్పటి వరకు నియోజకవర్గానికి రూ.150కోట్ల నిధులు తీరుకురావటం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి డోర్నకల్ అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు.అమృత్ భారత్ కింద మున్సిపాలిటీకి రూ.25 కోట్లు మంచినీటి సమస్య పరిష్కరించటానికి మరిపెడ,డోర్నకల్ మున్సిపాలిటీకి కేటాయించటం జరిగిందన్నారు.ఈ నిధులతో భవిష్యత్తులో పట్టణం ఎంత పెరిగినా వారికి మంచి నీరు అందించాలనే ఉద్దేశంతో ఇప్పుడే ప్రణాళికలు చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా రెండు మున్సిపాలిటీ అభివృద్ధికి మరో రూ.20కోట్లు మంజూరు చేయటం జరిగిందని,పనులు కూడా ప్రతిపాదించటం జరిగిందని కలెక్టర్ పర్యవేక్షణ అనంతరం అవి మొదలైతాయన్నారు.అన్ని వర్గాలను అన్ని రంగాల్లో అభ్యున్నతి దిశగా నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,పాలెరు నియోజకవర్గ ఇంచార్జి, ఖమ్మం లీగల్ ప్రాక్టిషనర్ మద్దిశ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,మున్సిపల్ వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కో ఆప్షన్ షేక్ మక్సూద్,వార్డు కౌన్సిలర్లు వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు పానుగోతు రాంలాల్,కృష్ణ, మండల నాయకులు గంధసిరి అంబరీష,షేక్ అఫ్జల్,బోర గంగయ్య,గుండగాని వెంకన్న, కారంపుడి ఉపేందర్,బాష్పంగు రవికాంత్,బొడ్డు వెంకన్న, మాలోత్ బీకూ,మున్సిపల్ కమిషనర్ కే నరేష్ రెడ్డి, ఆశాలు,మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా భవన్ ముట్టడిని జయప్రదం చేయండి

## గొల్ల కురుమల జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్

తరిగొప్పుల డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) : పార్టీలకు అతీతంగా ప్రజా భవన్ ముట్టడినీ జయం ప్రదం చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆవుల ప్రభాకర్ అన్నారు మంగళవారం రోజున తరిగొప్పుల మండలంలోని గొల్ల కురుమల సభ్యులతో తాహాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వారికి వినతి పత్రాలు అందించారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఇప్పటివరకు అమలు చేయడం లేదు దీనికి నిరసనగా ఈనెల తొమ్మిదిన పార్టీలకతీతంగా ప్రజాభవన్ ముట్టడిని చేపడతామని రెండో విడత గొర్రెల పంపిణీ కోసం డీడీలు తీసిన వారికి గొర్రెలను పంపిణీ చేసి మిగిలినవారికి ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున గొర్రెల కొనుగోలు కోసం నగదు బదిలీ చేస్తానని నేటి వరకు పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటని, గొల్ల కురుమలకు మరియు గొర్రెలకు ప్రమాద బీమా పథకం ప్రమాదవశాత్తు చనిపోతే గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్రేషియా గొర్రెలు చనిపోతే ఒక్కోదానికి పదివేల రూపాయలు ఇన్సూరెన్స్ , 50 సంవత్సరాల దాటిన గొర్రెల కాపరులకు నెలకు 5000 రూపాయలు చొప్పున పింఛన్ జీవో నెంబర్ 559.1016 పూర్తిస్థాయిలో



అమలు పరచాలి గత రెండు సంవత్సరాలుగా పశు వైద్యశాలలో నట్టల పంపిణీ ని కూడా నిలిపివేశారు వెంటనే వాటిని పంపిణీ చేపట్టాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సంపత్ రమేష్ బాలయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ప్రభుత్వం చేయుత

## అన్ని పథకాలు వర్తింప చేస్తాం

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 03 మేజర్ న్యూస్: దివ్యాంగులకు అన్ని విధాల చేయూతనందిస్తామని ప్రభుత్వ పథకాలను వర్తింప చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాల యంలో మహిళా, శిశు, వయోవృద్దులు దివ్యంగులు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి దివ్యాం గులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. వారి సమస్యలపై వచ్చిన ఆరోపణలపై విచారణ నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. 2 వేలు లంచం అడిగారని దివ్యాంగులు చేసిన ఆరోపణలపై లిఖిత పూర్వకంగా వ్రాసి ఇవ్వాలని వాళ్ళ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యంగా ఏదైనా భూ, వ్యక్తిగత విషయాల్లో సమస్యలు ఉంటే వ్రాత పూర్వకంగా జిల్లా కలెక్టర్ కు ఇవ్వాలని, అలాగే ఒక కాపీ తనకు ఇస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రభుత్వం అర్హులకు అన్ని పథకాలు ఇస్తుందని తెలిపారు. దివ్యాంగుల హక్కులు, స్వావలంబన సాధికారత, సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పిస్తామని తెలిపా రు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూదివ్యాంగులు తమ సామ ర్థ్యాలను నిరూపించుకునే ఎన్నో అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకుని, దివ్యాంగులు ముందుకు సాగాలని సూచించారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందచేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కౌన్సిలర్లు రవీందర్, శ్రీను, రేణుక, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన సి యస్ ఐ విద్యార్థులు



శాయంపేట, డిసెంబర్ 3, ( సూర్య న్యూస్ ): హనుమకొండ లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు మండలంలోని కాట్రపల్లి సి యస్ ఐ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరు ప్రాజెక్టులలో సత్తా చాటారని తెలిపారు.ఈ పోటీలలో జరుపుల చందు నాయక్, గైడ్ టీచర్ రాజు నాయక్ మ్యాథ్స్ కేటగిరి కింద రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమములో పాఠశాల యాజమాన్యం రెవరెండ్ సామ్ జార్జ్ పాల్గొని విద్యార్థులను అభిందించారు. ఈ పోటీల్లో వరుణ్ సందేశ్, అక్షయ్, రూత్విక, హస్మిత, ప్రజ్వల్ కుమార్ మరియు ఉపాధ్యాయులు అనిల్ కుమార్, రాజన్న, రాజు నాయక్, ప్రవళిక, శైలజ, బీజయ్, సామెల్,ఉమ, శృతి, మోనియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మనో సంకల్పం ముందు వైకల్యం అవరోధం కాదు

## హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: మనో సంకల్పం ముందు వైకల్యం అవరోధం కాదని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినో త్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ భవన్ లో జిల్లా మహిళలు పిల్లలు దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన జరిగింది. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం థీమ్( సమిష్టి స్థిరమైన భవిష్యత్తు కోసం వైకల్యాలు ఉన్న వ్యక్తుల నాయకత్వాన్ని విస్తరించడం) – ఉద్దేశించి మాట్లాడుతూ వైకల్యం ఉన్నదని బాధ పడుతూ కూర్చోక భవిష్యత్ పై దృష్టి సారించి జీవితాన్ని మలచుకోవాలని, వైకల్యం ఉండి ఉన్న స్థితి నుండి అత్యున్నత స్థితికి ఎదిగిన వారి జీవితాలను ఆదర్శంగా చేసుకొని భవిష్యత్ దిశగా పయనించాలని అన్నారు. దివ్యాంగులై జీవితంలో ఎదిగిన వారు మరో పది మందికి ఆదర్శంగా నిలవాలని, ఆ పది మంది మరో కొంతమందికి ఆదర్శమై సంఘటిత శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యను అభ్యసించిన వారు, ఉపాధి రంగాల్లో రాణించాలనుకునేవారు ఓబీఎంఎస్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకునే వారు పోర్టల్ లో అప్లై చేసుకోవాలని, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగం పొందాలనుకునేవారు ఉపాధి శిక్షణ అధికారి పోర్టల్ లో సంప్రదించాలని, అర్హులైన మహిళా దివ్యాంగులు మహిళా శక్తి పథకాల ద్వారా రాణించాలని






అన్నారు.అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సౌకర్యార్థం ప్రతి ప్రభుత్వ కార్యాలయంకు వచ్చినప్పుడు వారికి ర్యాంపు సౌకర్యం కల్పించాలని అట్టి నిబంధనలు ఇదివరకే అన్ని శాఖలకు పంపించామని వాటి అమలుకు మళ్ళీ సూచన చేస్తామని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి మాట్లాడుతూ ప్రి,పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు, స్వయం ఉపాధి పథకాలు, వివాహ ప్రోత్సాహక బహుమతి,తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ , దివ్యాంగుల ఉపాధి అవకాశాలు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు సర్దార్ దర్శన్ సింగ్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పథకాల అమలు గురించి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా బన్ను, మల్లికాంబ, స్పందన,అతిథి, వికాస్,లిటిల్ ఫ్లవర్స్ సంస్థల చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.అనంతరం ఇటీవల జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ బహుమతి ప్రదానోత్సవం చేసారు. కార్యక్రమంలో ఆర్జేడీ ఝాన్సి లక్ష్మి బాయి, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిఆర్డీఓ ఎం శ్రీనివాస్, ఏపిడి శ్రీనవాస రావు, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు కే అనితారెడ్డి, ప్రముఖ కవి, విద్యా ఫౌండేషన్ చైర్మన్ బిల్ల మహేందర్, డాక్టర్ వెంకట్ రాం రెడ్డి, సిడిపివోలు విశ్వజ, స్వరూప, స్వాతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ,కార్యాలయ సూపరింటెండెంట్ జి లక్ష్మి కాంత్ రెడ్డి, ఎఫ్ఆర్వో రవి కృష్ణ , ఇన్చార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, కళ్యాణి, సుమలత, అరుణ, స్వర్ణలత దివ్యాంగుల జిల్లా కమిటీ బాధ్యులు డి శ్రీనివాస్,ధనుంజయ్,కుంట రాజు, సంతోష్ రెడ్డి, సురేష్, అరుణ్ కుమార్,వనిత జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని తరిమేద్దాం...

### దేశాభ్యుదయానికి పునాదులు వేద్దాం

### ఎవరైనా లంచం అడిగితే ఇవ్వవద్దు

### ఏ ప్రభుత్వ ఉద్యోగి అయిన లంచం అడిగితే

### 1064 కి ఫోన్ చేయండి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద



వరంగల్ టౌన్, డిసెంబర్ 03 , మేజర్ న్యూస్ సూర్య, అవినీతి ని తరిమేసి దేశాభ్యుదయానికి పునాదులు వేద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. మంగళవారం ఏసిబి వారోత్సవాల్లో భాగంగా ఏసీబీ వారి కరపత్రాలను , పోస్టర్స్ ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ ఎవరైనా లంచం అడిగితే ఇవ్వవద్దని , ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా మీ పని చేయుటకు లంచం అడిగితే ఏసిబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏసీబీ వరంగల్ రేంజ్ డిఎస్పీ సాంబయ్య , ఇన్స్ స్పెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందికి గురి చేస్తే సహించేది లేదు

### మిల్లర్లను హెచ్చరించిన ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య:రైతులను ఇబ్బందికి గురి చేస్తే సహించేది లేదని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయ రావు మిల్లర్లును హెచ్చరించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ డిఎం, డిఆర్డీఏ, సహకార, మార్కెటింగ్, మిల్లర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులను దోపిడీకి గురి చేస్తే సహించని అన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన అన్నదాతను తాలు, తరుగు పేరుతో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని,మిల్లులను సీజ్ చేస్తామని తెలిపారు.ఇష్టం లేకపోతే తీసుకోవద్దని మిల్లులను మూత పెట్టుకోవాలని, అంతేకాని రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపారులు ఎదగాలి – కానీ రైతులను దోపిడీ చేయొద్దని పేర్కొన్నారు. రైతు నుండి ఫిర్యాదు వస్తే మిల్లును సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రక్ షీట్ ఇచ్చిన తర్వాత డిసిఓ, డిఆర్డిఓ, డిఎం, మిల్లర్లదే బాధ్యతని, రైతుకు ఎలాంటి బాధ్యత ఉండదని ఆయన స్పష్టం చేశారు. సహకార సంఘాలు కమిషన్లు తీసుకుంటున్నారు కానీ రైతులకు సేవ చేయటంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లర్లపై ఏం చర్యలు తీసుకున్నారు చెప్పాలని డిసిఓ ప్రశ్నించారు.ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియపై మొగలపల్లి సింగిల్ విండో చైర్మన్ తో ఫోన్లో మాట్లాడించారుఎందుకు ఇలా జరుగుతుందని డీసీవో ను ప్రశ్నించగా ఒకటి, రెండు చోట్ల జరుగుతుందని డిసిఓ చెప్పిన సమాధానంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 12 రోజుల నుంచి రైతులను మిల్లర్లు ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని డిసిఓ చర్యలు తీసుకోవడం లేదని, కొనుగోలులో కమిషన్లు మాత్రం కావాలని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిసిఎస్ఓ శ్రీనాథ్, డిఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, డిఆర్డిఓ నరేష్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి

### సాటి మనిషిని ప్రేమించడం మానవత్వం

### ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 3,మేజర్ న్యూస్(సూర్య): దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలని ప్రభుత్వ విప్ డాక్టర్ రామ చంద్రనాయక్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ, దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్,డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మనోధర్యంతో విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో దివ్యాంగులు ముందుకు సాగాలని, కోరారు.రాష్ట్ర ప్రభుత్వం దివ్యంగుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల కోసం







ప్రత్యేక సమయం కేటాయించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, వినికిడి లోపం, అంగవైకల్యం, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహబూబా బాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం కేటాయించిన వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, మోటార్స్ సైకిల్స్, పెన్ షన్స్, తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.వారికోసం ప్రత్యేక బ్యాంకు సబ్సిడీ రుణాలను తదితరాంశాలను పరిశీలించి కృషి చేస్తామని అన్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ దివ్యాంగుల కోరికల మేరకు పరిశీలించి,అన్ని పరిష్కరిస్తామని జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల కోసం ప్రత్యేక సమయం కేటాయిస్తామన్నారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, దివ్యాంగుల సంఘం నాయకులు తదితరులు వారి సంక్షేమపై మాట్లాడారు. అనంతరం దివ్యాంగుల క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగులు వెల్ఫేర్ అధికారిని, ధనమ్మ, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, ఉష రాణి, సులోచన పాల్గొన్నారు.



## కన్నాయిగూడెంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం



కన్నాయిగూడెం, డిసెంబర్ 03(మేజర్ న్యూస్ సూర్య ): మంగళవారం రోజున కన్నాయిగూడెం మండలంలోని కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశాడే నిర్వహించారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపైన్ 2024 డిసెంబర్ 2 నుంచి 15 వరకు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా లెప్రసీ ఓరియంటేషన్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో, సిబ్బందితో లెప్రసీ కంట్రోల్ స్లోగన్స్ తో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ సంజీవ్ రావు మాట్లాడుతూ లెప్రసీని 2030 సంవత్సరం కల్లా నిర్మూలన చేసే దిశగా మన క్యాంపెయిన్ సాగుతుందని , లెప్రసీ వ్యాధిగ్రస్తులను త్వరగా గుర్తించడం వలన అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చునని, సమాజంలో ఈ వ్యాధి యొక్క అంతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని వివరించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ పై రివ్యూ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభినవ్, డిపిఎమ్ఓ సంజీవరావు, ఆస్పిరేషన్ బ్లాక్ కోఆర్డినేటర్ రవీష్, సూపర్వైజర్ ఏవి రమణకుమారి, మేల్ అసిస్టెంట్స్ ,ఫిమేల్ అసిస్టెంట్స్ మరియు ఆశాలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగ దినోత్సవ సన్మాన సభ



మంగపేట, డిశంబర్ 3, సూర్య(మేజర్ న్యూస్):మండలంలోని రాజుపేట జడ్.పి.హెచ్.ఎస్ పిఎం శ్రీ పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సన్మాన సభను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు దివ్యంగ విద్యార్థులకు మరియు ఒక ఉపాధ్యాయునికి పాఠశాల బృందం శాలువా కప్పి బోకే అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల క్రీడలు నిర్వహించి, వారి యొక్క శక్తి సామర్థ్యాలను గుర్తించి పీఎం శ్రీ స్కీం ద్వారా బహుమతులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ ఉపాధ్యాయులు గడ్డం శ్రీని వాస్ మాట్లాడుతూ దివ్యాంగులలోని నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను ప్ర భుత్వం గుర్తించి వారికి రావలసిన ఉచిత పథకాల ను విద్యార్థులకు అందే లా ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ మాట్లాడుతూ దివ్యాంగులను చిన్న చూపు చూడొద్దని, వారికి సమాన గౌరవం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో స్టాఫ్ మెంబర్స్ మద్దెల నాగమణి , శనిగారపు జమున, దాట్ల పద్మ, భూక్య మహాదేవి, వజ్జే సుజాత ,వట్టి రాజ్యలక్ష్మి, అనుమ పావని, డి ప్రవీణ్ కుమార్, గుండారపు శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్ , కె పోషన్న , రాజన్న చీపురు రామారావు, కారం గణేష్ , రాస మల్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెదనాగారం కాంగ్రెస్ పార్టీ రథ సారథులు వీరే



నర్సింహులపేట నవంబర్ 3 సూర్య మేజర్ న్యూస్: పెదనాగారం కాంగ్రెస్ పార్టీ రథ సారథులు వీరే. మంగళవారం మండలంలోని పెదనాగారం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ ఆదేశాల మేరకు సీనియర్ మండల నాయకులు పెద్దనాగరం గ్రామ అధ్యక్షులు శేరి రామకృష్ణ ఆధ్వర్యంలో పెద్దనాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యవర్గ కమిటీ ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశమై ఎన్నుకోవడం జరిగింది. పెద్దనాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా చెలమల్ల నరేష్ సన్నాఫ్ సర్వయ్య,ఉపాధ్యక్షులు మందుల రఘు,కార్యదర్శి ఎన్నమల్ల రవి,ప్రధాన కార్యదర్శి నాగన్న బోయిన గౌరయ్య,కోశాధికారి దువ్వ సురేష్,గ్రామ కిసాన్ సేల్ అధ్యక్షులు బొక్క జగన్మోహన్ రెడ్డి,కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు చలమల్ల మురళి సన్నాఫ్ సోమయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ గౌరవ సలహాదారులు చలమల్ల వీరస్వామి,పదిర శ్రీను,గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చిత్తనూరి నాగరాజ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్( బద్రీనాథ్ ),గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు దువ్వ పవన్,గ్రామ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దుస్స సుగుణమ్మ,గ్రామ కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు గౌరెపాటిప్రమీల,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు చిత్తనూరి నరేష్,కొమ్ము ఉపేందర్,కూరాకుల నాగరాజ్,జిల్లోజు నాగేంద్ర చారి,చింతోజు రమేష్, యనమల్ల రాజు,నల్లగంటి ఉపేందర్,గంట కొమురెల్లి బేత మల్ల నరసయ్య,పాక ఐలయ్య గాడుదుల వెంకన్న సన్నాఫ్ మల్లయ్య,వీరిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది ఇది ఏకగ్రీవ తీర్మానం.ప్రస్తుతం పెద్ద నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న శేరీ రామకృష్ణ తన పదవికి రాజీనామా చేశారు. శేరి రామకృష్ణ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతారనివారు అన్నారు.పెదనాగరం గ్రామంలో ఎన్నుకున్న నూతన కమిటీ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ శుభాకాంక్షలు తెలియపరిచారు.



## మెరుగు సూరయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



నర్సింహుల పేట నవంబర్ 3 సూర్య మేజర్ న్యూస్. మెరుగు సూరయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్. మండలంలోని ముంగిమడుగు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మెరుగు శంకర్ గౌడ్ సోదరుడు మెరుగు సూరయ్య సోమవారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముంగిమడుగు మాజీ ఎంపిటిసి గుగులోతు రవి, నాయక్ బిఆర్ఎస్ నాయకులు కోటగిరి చంద్రశేఖర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు దొనకేని సారయ్య, దొంతు రామ్మూర్తి,గూగుల్ శ్రీనివాస్, దొడ్డేల వీరయ్య, రామ్మూర్తి, ఆటో రాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలు



రాయపర్తి, డిసెంబర్3 (మేజర్ న్యూస్ సూర్య): రాయపర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ అమరుడు కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలను మంగళవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ జడ్పీటిసి రంగు కుమార్ గౌడ్,రైతు బంధు మాజీ మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు లు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కంది ప్రభాకర్, పోగులకొండ వేణు, ఓంకార్, చందు రామ్, రామ్ చంద్రు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మగ్గం వర్క్ సెంటర్ ప్రారంభం

### మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలి ఎఫ్ఎంఎం ఎస్ ఎస్ డైరెక్టర్ సిస్టర్ సహాయ




ఆత్మకూర్: డిసెంబర్ 03,( సూర్య న్యూస్): మహిళలు ఆర్థిక స్వాలంబన చేకూరి సాధికారత సాధించాలని ఎఫ్ ఎమ్ ఎమ్ ఎస్ ఎస్ డైరెక్టర్ సిస్టర్ సహాయ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎఫ్ఎం సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మగ్గం వరక్స్ శిక్షణ సెంటర్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ సిస్టర్ సహాయ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఉన్నత స్థానానికి ఎదగాలని మహిళా సాధికారత ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే మహిళలు పురుషులతో సమానంగా ఎదుగుతారని తెలిపారు మగ్గం వర్క్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, మేనేజర్ అజయ్ కుమార్ ,మా సోషల్ సర్వీస్ సొసైటీ కార్యదర్శి నాగ బండి శివప్రసాద్ ,శిక్షకురాలు మమత ,మాధవి ,పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

## 6 గ్యారెంటీలను 66 అబద్ధాలతో సరి పెట్టుకుంది

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి

రేగొండ,డిసెంబర్03(మేజర్ న్యూస్ సూర్య): మంగళవారం నియోజకవర్గంలో కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు గంగారపు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు,రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి పిలుపు మేరకు రేగొండ,గోరికొత్తపల్లి మండలాల్లో బీజేపీ మండలం పార్టీ అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి ,రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కోటంచ నుండి గోరికొత్తపెల్లి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీ లను సంవత్సరం గడుస్తున్న ఇప్పటి వరకు నెరవేర్చలేదని కాంగ్రెస్ పార్టీ కి బీజేపీ సవాల్ చేసింది.

ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా నిరసనగా బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశిదర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపయ్య హాజరయ్యారు. కోటంచ లక్ష్మి నరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పార్టీ జెండాను ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు.ఈ సందర్భంగా నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీద ప్రజలకు 6 గ్యారంటీలను 66 అబద్దాలతో సరిపెట్టుకుందని, చేతకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. ప్రజలను మోసం చేస్తే బీజేపీ పార్టీ చూస్తూ ఊరుకోదని రాబోయే రోజులో తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి అధిక స్థానాల్లో బిజెపి పార్టీ విజయ డంఖా మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్ ,పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, సభ్యత్వ జిల్లా ప్రముఖ జన్న మొగిలి, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు జగ్గయ్య , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, రాష్ట్ర, జిల్లా, మండల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను ఆపే శక్తి మాలలకు లేదు

## వివేక్ కు మంత్రి పదవి కోసమే సభ

## ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బిక్షపతి, శంకర్

టేకుమట్ల.డిసెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ ఆపే శక్తి మాలలకు లేదని ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు పారనంది బిక్షపతి మాదిగ,రేణుకుంట్ల శంకర్ మాదిగ అన్నారు.ఈ సందర్భంగా వారు మంగళవారం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అడ్డుకుంటే సహించేది లేదని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని తెలంగాణలో తల దాచుకోడనికి కూడా చోటు దొరకదని మాలలో కొందరు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని మనువాద పార్టీలో చేరి రాజకీయ పబ్బం కోసం ఊసరవెల్లిలా పార్టీలు మార్చిన ఘనత ఎమ్మెల్యే వివేక్ కుటుంబానిదే అని వారు గుర్తు చేశారు.కేవలం ఆయన మంత్రి పదవి కొసమే వివేక్ సభ నిర్వహించారని,కాంగ్రెస్ పార్టీ 2018 లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే చెప్పారని, దేశంలోనే మొదటగా వర్గీకరణ చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చెప్పారని,ఒకే పార్టీలో ఉంటూ వివేక్ అధిష్టానంను దిక్కరించే చర్యలు మానుకోవాలని తన స్వార్థం కోసం పార్టీలు మారే వివేక్ కు మాదిగలు తగిన రీతిలో బుద్ధి చెపుతామని వారు అన్నారు.ఇప్పటికైనా



ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు సహకరించి వర్గీకరణ స్వాగతించి అన్నదమ్ముళ్ల లాగా కలిసి ఉండే ప్రయత్నం చేద్దామని అన్నారు. మందకృష్ణ మాదిగ విమర్శించే స్థాయి మాలలకు లేదని వర్గీకరణ అడ్డుకుంటే చూస్తూ ఊరుకోమని వర్గీకరణ ద్వారానే సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే వివేక్ ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# విదేశాలలో ఉన్నత విద్యకు దరఖాస్తులకు ఆహ్వానం

## అల్ప సంఖ్యాక వర్గాల వారు ఆన్లైన్లో దరఖాస్తు

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 3 (మేజర్ న్యూస్): జిల్లాలోని అల్పసంఖ్యాక వర్గాల వారు విదేశాల్లో ఉన్నత విద్య కోసం ఆన్లైన్ లో ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని అల్ప సంఖ్యాక వర్గాల జిల్లా సంక్షేమ శాఖ అధికారి సిహెచ్ రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పై చదువుల నిమిత్తము సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకము ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టరోల్ స్టడీస్ కొరకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, సింగపూర్ దేశాలలో చదువుటకు అర్హత గల (ముస్లిం, క్రిస్టియన్స్, బుద్ధులు, సిక్కులు, జైన్లు, పార్సీస్) అభ్యర్ధుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆగస్టు 2024 నుండి డిసెంబర్ 2024 కాలంలో (ఫాల్ సీజన్) అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్ధులు www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవలెను. దరఖాస్తులు ఆన్ లైన్ నందు 31-12-2024 సా. 5.00 గం.ల వరకు నమోదు చేసుకొనవలెను. ఆన్ లైన్ నందు సమర్పించిన దరఖాస్తు మరియు జతపత్రాలు



జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారీ, ములుగు గారి కార్యాలయములో తేది 20.01. 2025 లోపు సమర్పించ వలెను. వివరాలకు జిల్లా మై నారిటీల సంక్షేమ అధికారి కార్యాలయం, ములుగు, రూం. నెం: 6, సంక్షేమ భవన్, ములుగు నందు సంప్రదించగలరు. మరిన్ని వివరాలకు 9989661146, సి.హెచ్. రవీందర్ రెడ్డి, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి ములుగు సంప్రదించాలని ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులను భయాందోళన గురిచేసిన వాచ్ మెన్ వెంటనే సస్పెండ్ చేయాలి

## ఎస్ఎఫ్ఐ నాయకులు



కాటారం, నవంబర్ 03, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతికి గృహంలో విద్యార్థులను భయాందోళన గురిచేసిన వాచ్ మెన్ ను విధుల నుండి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్, జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు అన్నారు. మంగళవారం వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనపై ఎస్సీ డిడి సునీత కు వసతి గృహం ల ఉన్న సమస్యల గురించి వివరించి వినతి పత్రం ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ డీడీ సునీత సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. భయభ్రాంతులకు గురిచేసిన వాచ్ మెన్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు వసతి గృహాల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఉన్న వసతి గృహాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. వసతి గృహాల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు..

# వికలాంగులకు బ్యాటరీ సైకిల్ లను అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్



రాయపర్తి,డిసెంబర్ 3(మేజర్ న్యూస్ సూర్య):వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు వికలాంగులకు మంగళవారం మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బ్యాటరీ సైకిళ్లను అందజేశారు.నిరుపేద వికలాంగులకు అండగా నిలబడాలని ఉద్దేశంతో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాటరీ సైకిల్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వికలాంగులు వైకల్యం తో బాధపడకుండా మనోధైర్యంతో ముందు కుసాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు,తెలంగాణ ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్, సాయికిరణ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ మురళిని కలిసిన కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మన్



వరంగల్ లీగల్: డిసెంబర్ 3: మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావును కాంగ్రెస్ లీగల్ సెల్ వరంగల్ జిల్లా ఛైర్మన్ శామంతుల శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కృష్ణుడి ప్రతిమను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన సందర్భంగా క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొండా ను కలిసిన వారిలో విజయ రాంచందర్, రాధిక, సుధాకర్, రాజు ఉన్నారు.

# రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**ఆరు గ్యారెంటీలు అరవై ఆరు అబద్దాలు**

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు**



స్టేషన్ ఘనపూర్,డిసెంబర్ 3,మేజర్ న్యూస్(సూర్య):సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు విమర్శించారు. మంగళ వారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో రైతు పండించిన వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తాని చెప్పి అధికారంలోకి రాగానే కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తానని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు.అదేవిధంగా నిరుద్యోగ భృతి,4000 వేల పింఛన్,మహిళలకు నెలకు 25 వేలు, రైతులకు,కవులు రైతులకు 15 వేల రైతు బంధు, ఎస్సీ,ఎస్టీ లకు 12 లక్షలు,ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాని చెప్పిన సీఎం ఇంతవరకు ఏమి చెయ్యలేదని ఎద్దేవాచేశారు.ఇచ్చినహామీలను నెరవేర్చాలని,దొడ్డు వడ్లకు 500 బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.అనంతరం కరపత్రం ఆవిష్కరించారు.ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంటరి కో కన్వీనర్ ఇనుగాల యుగేందర్ రెడ్డి,స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఐలోని అంజి రెడ్డి,స్టేషన్ ఘనపూర్ మండలాధ్యక్షుడు సట్ల వెంకటరమణ, చిల్పూర్ మండలాధ్యక్షుడు గంటే ఉపేందర్,మండల ప్రధాన కార్యదర్శి రాజునాయక్,ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్,కందిమల్ల కృష్ణమూర్తి, చిల్పూర్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రజనీకార్, బీజేవైఎం మండలాధ్యక్షుడు రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశయ సాధనకు అంగ వైకల్యం అడ్డురాదు




స్టేషన్ ఘనపూర్, డిసెంబర్3,మేజర్ న్యూస్(సూర్య): ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం మ్యూజిక్ టీచర్ గా పని చేస్తున్న టి శ్రవణ్ కుమార్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు. అంధుడైన శ్రవణ్ కుమార్ కుంగిపోకుండా మ్యూజిక్ డిప్లమా చదివి పాఠశాలలో పిల్లలకు సంగీత పాఠాలు చెప్పడంతోపాటు ఇంటి వద్ద పిల్లలకు మ్యూజిక్ శిక్షణ ఇవ్వడం అభినందనీయమని ఈ సందర్భంగా హెచ్ఎం కుసుమ రమేష్ అన్నారు.ఆశయ సాధనకు అంగవైకల్యం అడ్డురాదని విద్యా ర్థులు శ్రవణ్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, శ్రీనాథ్, శ్రీనికాంత్, యాదగిరి, కృష్ణ వేణి, వసంతకుమారి,ఇ. రమేష్, రాధాకృష్ణ, లక్ష్మీ ప్రసాద్, శర్మ ,నలినీ బాయ్, సురేఖ, అరుణ, ఫకీర్ దాస్, జ్యోతి జానకి, సర్వార్ పాషా, కొండ రవి పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవల్ టోపో

నర్సింహులపేట,డిసెంబర్03సూర్య మేజర్ న్యూస్. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవల్ టోపో అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ,బీసీ,ఆదర్శ పాఠశాల,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా హాస్టల్లోని వంటగదిలను,స్టోర్ రూంలను పరిశీ లిం చారు.మెనూ ప్రకారం భోజనం అందించాలని,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందివ్వాలని సూచించారు.హాస్టల్ పరిసరాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మోడల్ స్కూల్లో స్కావెంజర్ ను నియమించాలని జీపీ సిబ్బందితో ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచుకునేల చర్యలు తీసుకోవాలని అన్నారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థునిల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతలను ఉపాధి హామీ నిధుల నుండి నిర్మించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు.ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్



నాగరాజు,ఎంపీడీవో మాధవి, ఎంఈఓ రామ్మోహన్ రావు, ఎంపీవో కిన్నెర యాకయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# శ్రీకాంత్ చారి మరణం ఉద్యమానికి ఊపిరి పోసింది

భీమదేవరపల్లి డిసెంబర్ 3 మేజర్ న్యూస్: కెసిఆర్ ఆమరణ దీక్ష విరమిస్తున్నట్లు వచ్చిన వార్తను చూసిన శ్రీకాంత్ చారి ఉద్యమము ఆగిపోతుందని భావించి. ఉద్యమం సజీవంగా ఉండి మరింత ఉదృతమైతే తప్ప పాలకులు స్పందించరని తన చావే దీనికి ఉపయోగమని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆరోజు నుండి రాష్ట్రం వచ్చేవరకు ఉద్యమం ఉవ్వెత్తిన ఎగసి పడింది. 1200 ల అమరుల త్యాగాలు చేసిన కొన్ని మరణాలు కేంద్ర ప్రభుత్వం కనులు తెరిపించినాయి. ఇషాంత్ రెడ్డి మరణం ఉప ఎన్నికల్లో ఉద్యమ పార్టీల అభ్యర్థుల గెలుపుకు ఉపయోగపడింది తెలంగాణ వాదం ప్రజల్లో ఉందని నిరూపణ అయింది యాదిరెడ్డి మరణం ఢిల్లీ పార్లమెంట్ ముందు ఉరిబెట్టుకోవడం అప్పటి కేంద్ర ప్రభుత్వ పెద్దల కండ్లు తెరిపిస్తే. ఆంధ్ర వలస పాలకుల కుట్రలు తెంచుకొని శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది అమరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లి రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కి భీమదేవరపల్లి మండల ఉద్యమకారుల తరపున విజ్ఞప్తి చేస్తున్నాం అని జేఏసీ చైర్మన్ డాయగల సారయ్య అన్నారు రాష్ట్ర నాయకులు చెప్యాలా ప్రభాకర్ డాక్టర్ ఎద్దుల పురం తిరుపత్ ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ ఆదరి శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జేఏసీ కన్వీనర్ ఉప్పుల కుమారస్వామి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మాల రామ్మూర్తి మాజీ ముల్కనూర్ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్ నాయకులు కోగల రమేశ్రామచంద్ర రెడ్డి కండే రమేష్ మాజీ సర్పంచ్ వంగర అంబాల చక్రపాణి ఎమ్మార్పీఎస్ నాయకులు ఐలపాక స్వామి పార్నందుల మహేందర్ అంబాల రాజు.



## రాజకీయాలు పక్కన పెట్టి... పరకాల పట్టణ అభివృద్ధికి

# ప్రతి ఒక్కరూ సహకరించాలి



**పరకాల పట్టణ అభివృద్ధికి 45 కోట్లు మంజూరు చేయాలని సీఎంను కోరాం**

**10 సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మవద్దు**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల ,డిసెంబర్ 0 3 ,మేజర్ న్యూస్ సూర్య: రాజకీయాలు పక్కన పెట్టి పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు. మంగళవారం పరకాల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా 7 , 8వ వార్డులో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పర్యటించారు. రాజుపేట, సీతారాంపురం తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే పర్యటించారు. అనంతరం ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా రాజుపేట, సీతారాంపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూపరకాల పట్టణంలోని డ్రైనేజీ రోడ్లు పరిస్థితిని అంచనా వేసి ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఒక కన్సల్టెన్సీ ద్వారా అంచనా వేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి 45 కోట్ల ఇవ్వాలని కోరామన్నారు. మూడు దశలలో అభివృద్ధి చేసేందుకు మొదటి విడతలో 15 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. అమృత్ పథకం కింద 11 కోట్లతో వాటర్ ట్యాంక్ పైప్లైన్, తదితర పనులు చేపడు తున్నామన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడుతున్నామని, వచ్చే మూడు సంవత్సరాలలో పరకాల పట్టణాన్ని రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్య పరిష్కరించి 100 శాతం అభివృద్ధి చేస్తామన్నారు. పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట వరకు 14 కి మీ నాలుగో లైన్ల రోడ్డు మంజూరైనదని, ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీని నిర్మిస్తున్నామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని చెప్పి కెసిఆర్ మాయమాటలకు ప్రజలు నమ్మి, ఉన్న ఇండ్లను కూల్చుకొని బజారున పడ్డారన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీలు అమలు చేస్తామని ఇచ్చినది వాస్తవమేనని, కానీ గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సకాలంలో అమలు చేయ లేకపోతున్నామన్నారు. ఆర్థిక సర్దుబాటు చేసుకుంటూ అంచలంచలుగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 ఉచిత కరెంట్, 500 రూ వంట గ్యాస్, రెండు లక్షల లోపు రైతులు మాఫీ, ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు తదితర అమలు చేస్తున్నామన్నారు. నిరుపయోగంగా ఉన్న పల్లె దవాఖానాలను ఉపయోగంలోకి తేవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నిర్మాణంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును పరిశీలించారు. రాష్ట్రాన్ని 10 సంవత్సరాలుగా దోచుకున్న బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మరాదని, ఇది ప్రజా ప్రభుత్వం అని,ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో దరఖాస్తులు స్వీకరించి గ్రామసభలు ఏర్పాటుచేసి గ్రామాలలో ఉన్న వారికి ప్రియారిటి ప్రకారం ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వ పాలకులు ప్రజల కోసం కాకుండా తన కాంట్రాక్టు ల కోసం అభివృద్ధి పనులు చేశారని, గత ప్రభుత్వ పాలకుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో ప్రజలు అర్థం చేసు కోవాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో పెట్టి ప్రజలకు వివరించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అన్నారు.రాష్ట్రంలో ఏడు లక్షల కోట్ల అప్పు ఉన్నదాని సంగతి ఏ సందర్భంలో కూడా తెలియజేయలేదు అన్నారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ, కమిషనర్ సుష్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.





## ఎస్ఐ హరీష్ పార్థీవ దేహానికి ఘన నివాళి

**పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర,ములుగు ఎస్పీ శబరీష్**

రేగొండ(గొరికొత్తపల్లి) డిసెంబర్ 03(మేజర్ న్యూస్ సూర్య):వాజేడు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రుద్రారపు హరీష్ (29) సోమవారం తెల్లవారు జామున ఓ రిసార్ట్ లో తన సర్వీస్ రివాల్వర్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అందరిని కలిచి వేసింది. కాగా తన స్వగ్రామమైన ఉమ్మడి రేగొండ మండలం వెంకటేశ్వర్లపల్లి కి మంగళవారం ఉదయం హరీష్ మృతదేహం చేరుకుంది. హరీష్ కుటుంబసభ్యులను జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ములుగు ఎస్పీ శబరీష్ నివాళులు అర్పించారు. హరీష్ మృతదేహానికి పూలమాల వేసి తన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. హరీష్ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని అన్నారు.





## హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

**చకిలేలా అలివేణి నాగరాజు దంపతులు**

**ప్రసాద వితరణ లో పాల్గొన్న పనీరాజ్ మణిరాజ్**



తొర్రూర్ డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూర్ పట్టణంలోని మహబూబాబాద్ రోడ్ లో గల హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో మాల ధారణ చేసిన స్వాములకు మంగళవారం చకిలేల. అలివేణి నాగరాజు పని రాజ్ మణిరాజ్ ల ఆధ్వర్యంలోఅయ్యప్ప స్వామి దేవాలయం సన్నిధానంలో అన్న ప్రసాద ము మాల దారులైన అయ్యప్ప స్వాములకు, అందజేశారు.వారికి వారి కుటుంబసభ్యులకు ఆ దేవదేవుడు అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు, ఆశీస్సులు మెండుగా కలగాలనీ అయ్యప్ప స్వాములు దేవస్థానం నిర్వాహకులు . అన్నదాత ల ను అన్నదాత సుఖీభవ అని స్వాములు ముక్తకంఠంతో దీవించినారు.

## మానవాళి సన్మార్గానికి భగవద్గీత - కంఠస్థ శ్లోకాల పోటీల్లో సింహాద్రి కి ప్రశంస



మరిపెడ,డిసెంబర్ 03,మేజర్ న్యూస్(సూర్య):మానవాళి సన్మార్గం లో నడిచి సమాజ శ్రేయస్సు కోసం శ్రీ కృష్ణ పరమాత్మ అందజేసిన దివ్యమైన గ్రంథం ప్రతి ఒక్కరు పఠించి ఆచరించాలని ఇస్కాన్ నిర్వాహకులు శ్రీ జీవ దాస్ అన్నారు.ఖమ్మం జిల్లాలో విద్యార్థులకు మంగళవారం విశ్వ హిందూ పరిషత్, ఇస్కాన్ సంయుక్తంగా నిర్వహించిన భగవద్గీత శ్లోకాల కంఠస్త పోటీల్లో మరిపెడబంగ్లాకు టీ ఎస్ మోడల్ స్కూల్ కు చెందిన దాసరోజు సింహాద్రి రామానూజ చారి భక్తి యోగం లోని 20 శ్లోకాలు పఠనం చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఆయనకు ఈ సందర్భంగా ప్రశంస పత్రం, భగవద్గీత అందజేశారు.ప్రతి విద్యార్థి గీత చదివి రాత మార్చుకోవాలని తెలిపారు.

# ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి



కేసముద్రం,డిసెంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ తొలి అమరుడు దాసోజు శ్రీకాంతాచారి 15వ,వర్ధంతి పురస్కరించుకొని కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి శ్రీకాంతాచారి ఆత్మ బలిదానం కీలక సంఘటనగా మారిందని, తెలంగాణ ఉద్యమాన్ని తీవ్రం చేసిందని తెలిపారు. మండల ఉద్యమకారుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల కట్టమల్లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి,రూ.10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని తెలిపారు. మండల ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం తన జీవితాన్ని త్యాగంచేసిన శ్రీకాంతాచారి గొప్ప వీరుడని,మంటల్లో కాలిపోతూ తెలంగాణ నినాదాన్ని విడవని త్యాగశీలి అని,శ్రీకాంతా చారి ఆత్మబలిదానం, కేసముద్రం మణుగూరు ప్యాసింజర్ దహన ఘటనలు తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, జేఏసీ మాజీ అధ్యక్షులు మోడెం రవీందర్ గౌడ్,విద్యార్థి, యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు బాణాల నాగరాజు, కొలిపాక వెంకన్న, చిట్యాల వీరన్న, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, సాంస్కృతిక విభాగం కళాకారుడు వంగాల అశోక్, గాండ్ల మలేందర్, సామల లక్ష్మీనారాయణ, వెంకట రమణ,బాల్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు కనీస వేతన చట్ట ప్రకారం 18 వేల రూపాయల వేతనం చెల్లించాలి.





**-ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి**

**తొర్రూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వాలిత కు ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతి**

తొర్రూరు డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య)డిసెంబర్లో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు కనీస వేతన చట్ట ప్రకారం 18 వేల రూపాయల నెలసరి వేతనం నిర్ణయించాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటియు) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఆశా వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలితకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రం తీసుకున్న మెడికల్ ఆఫీసర్ వెంటనే స్పందించి మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి చేరవేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రెసిడెంట్ ఆకు మాధవి మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన ఆశా వర్కర్ల జీవితం మారడం లేదని ఆశా వర్కర్లు అందరూ సంఘటితంగా ఉన్నప్పుడే మన సమస్యలను పరిష్కరించుకోగలుగుతామని అన్నారు. కనీస వేతన చట్ట ప్రకారం ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల నెలసరి వేతనం అందజేయడమే కాకుండా.. పీఎఫ్, ఈఎస్ఐతో ఉద్యోగ భద్రత కల్పించాలని.. గతంలో ఇచ్చిన హామీ ఆశా వర్కర్లకు 50 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని.. రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ 5 లక్షల రూపాయలు వర్తింపజేయాలని... సంవత్సరం 20 రోజుల వేతనంతో కూడిన సెలవులు వర్తింపజేయాలని... ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

# కేటీఆర్ సేన హన్మకొండ అర్బన్ ప్రెసిడెంట్‌గా గబ్బేట కిరణ్ (సిద్దు )

కాజీపేట డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలం బాపూజీ నగర్ ప్రాంతానికి చెందిన గబ్బెట కిరణ్ అర్బన్ జిల్లా కేటీఆర్ సేన అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మొంగని మనోహర్ ఆదేశాల మేరకు ఆయనకు నియామక పత్రాన్ని కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరేశ్ మైనాల శుక్రవారం అందజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని నరేశ్ సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్షని వెల్లడించారు.ఈ సందర్భంగా కేటీఆర్ సేన హన్మకొండ అర్బన్ ప్రెసిడెంట్ గబ్బేట కరుణ్ (సిద్ధు) మాట్లాడుతూ.. తన తండ్రి తెలంగాణ ఉద్యమ కారుడు అని గుర్తించి నాపై నమ్మకముంచి ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు నరేశ్, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా నాకు అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని వెల్లడించారు. రాష్ట్రంలో భవిష్యత్తులో రాబోయేది కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కేటీఆర్ కు



ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్ సర్కారు ఓర్వలేకపోతున్నదని విమర్శించారు.

## బిఆర్ఎస్ నాయకుల గురుకుల బాట




తరిగొప్పుల నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య)టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు టిఆర్ఎస్వి రాష్ట్ర విభాగం పిలుపుమేరకు తరిగొప్పుల మండల కేంద్రంలోనికస్తూర్బా గాంధీ విద్యాలయంలో మంగళవారం రోజున రాష్ట్ర నాయకులు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు గురుకుల బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంల టిఆర్ఎస్వి యూత్ రాష్ట్ర అధ్యక్షులు గోదరాజ్ చందు రాళ్ల బండి చందు జితేందర్ రెడ్డి కిరణ్ కుమార్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి రాజారాం జార్జిరెడ్డి చిలువేరు లింగం సుదర్శన్ తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, రాజు ప్రభుదాస్ సంజీవ టోనీ తదితరులు పాల్గొన్నారు.

# జీవ పరినామ సిద్ధాంత ప్రచార ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ



ధర్మసాగర్ డిసెంబర్ 3 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక సదస్సులో భాగంగా జీవపరిణామ సిద్ధాంత ప్రచార ఉద్యమం అనే వాల్ పోస్టర్ను మంగళవారం జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షత వహించగా సైన్స్ టీచర్ ప్రధాన ఉపన్యాసం చేశారు. సైన్స్ ప్రకారం ప్రతి జీవి తమ పూర్వీకుల నుండి ఆవిష్కరించిందని మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా జీవులు పరిణామం చెందడం అనేది సహజ లక్షణమని వివరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ప్రచురించిన చార్లెస్ డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని ప్రకటించిన పోస్టర్ను ఉపాధ్యాయులు ఆవిష్కరించి వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా సురేష్ వ్యవహరించగా ఉపాధ్యాయులు పద్మజ, రాజమ్మ, కిరణ్మయి, రామకృష్ణ,



ప్రసన్న తదితరు పాల్గొని జీవ పరిణామ సిద్ధాంతం గురించి విద్యార్థులతో మాట్లాడారు.


# సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

## మండల పరిషత్ కార్యాలయంలో సమన్వయ సమావేశం ఎంపీడీవో అనిల్ కుమార్




ధర్మసాగర్ డిసెంబర్ 3 (మేజర్ న్యూస్) రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా డిసెంబర్ 7 ,8 తేదీల్లో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాల్సిందిగా ఎంపీడీవో అనిల్ కుమార్ కోరారు. మంగళవారం స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్ , ప్రభుత్వ అధికారులతో పాటు వివిధ స్థాయి అధికారులతో సన్నాహక సమన్వయ సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో క్రీడా పోటీలు నిర్వహించడానికి అన్ని సౌకర్యాలు సమకూర్చుకొని విజయంతం చేయవలసిందిగా వారు కోరారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయిలో జరిగే ఈ పోటీలు డిసెంబర్ 10, 11 ,12 జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, సిఐ ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్, ఎంపీఓ అఫ్జల్ ,బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి , ఎంఈఓ రాందాన్, పిఇటి ప్రసన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పంచాయతీ కార్యదర్శి కి ప్రశంసా పత్రం



శాయంపేట, డిసెంబర్ 3, ( సూర్య న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దివ్యాంగులకు అత్యధిక పని దినాలు కల్పించినందుకు గాను మంగళవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో జరిగిన సమావేశంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మైలారం గ్రామ పంచాయతీ కార్యదర్శి గందె రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ అరికిల్ల సుమన్ లు డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.

వీరితోపాటు ఉపాధి హామీలో అత్యధిక పని దినాలకు వెళ్లిన జోగంపల్లి గ్రామానికి చెందిన కౌటం లక్ష్మీనారాయణ ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.

## పాత బిల్లులు చెల్లిస్తేనే సర్వేలో పాల్గొంటాం

**- సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల నిరసన**

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న**



మరిపెడ,డిసెంబర్ 03,మేజర్ న్యూస్(సూర్య):2021-2023 సంవత్సరం కాలంలో వివిధ సందర్భాలలో నిర్వహించిన సర్వేలల్లో పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లిస్తేనే నేడు నిర్వహించే కుష్టి వ్యాధి సర్వేలో పాల్గొంటామని మరిపెడ మండల ఆశా కార్యకర్తలు స్పష్టం చేశారు.మంగళవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న పాల్గొని.వారు మాట్లాడుతూ కనీస వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నాయని ఆయన విమర్శించారు.2021 2023 సంవత్సరంలో ఎల్సిడిసి,హెచ్ బి ఎన్ సి, హెచ్ బి వై సి ఇతర ఒకేషనల్ సర్వేలలో ఆశా కార్యకర్తలు పనిచేసిన వారికి ఇవ్వాల్సిన బిల్లులను ప్రభుత్వాలు చెల్లించకుండా పెండింగ్లో పెట్టాయని వీరన్న ఆరోపించారు.ఆశా కార్యకర్తలతో ప్రభుత్వాలు వెట్టిచాకిరికి గురి చేస్తున్నాయని అన్నారు. డిసెంబర్ 2 నుండి 15వ తారీకు వరకు నిర్వహించే కుష్టి వ్యాధి గ్రహస్తుల సర్వేను బహిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆశా కార్యకర్తలు ఎవరు కూడా సర్వేలో ఉండమని తేల్చి చెప్పుతూ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల జిల్లా కార్యదర్శి వంగూరి ఉపేంద్ర,మండల అధ్యక్షురాలు ఆసియా, కార్యదర్శి సునీత,సంపూర్ణ ఉమారాణి,శ్రీలత, శైలజ,శ్రీదేవి, లలిత,అరుణ,జ్యోతి,పవని,విజయ,మాధవి,వీరలక్ష్మి,పార్వతమ్మ, తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ వారోత్సవాలు



మహబూబాబాద్,డిసెంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి మురళీధర్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణహావారోత్సవాల తేదీ 02-12-2024 నుండి 08-12-2024 వరకు జరుగుతాయని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ సిబ్బందితో చేస్తూ, ఇంటి వద్ద గాని లేదా ఆఫీస్ వద్ద ఒక గదిని విడిచేటప్పుడు నేను అన్ని విద్యుత్ పరికరాలను ఆఫ్ చేస్తానని, నేను ఎక్కువగా ఖాళీ నడకన సైకిల్పై లేదా ప్రజా రవాణా బస్సులలోనే ప్రయాణిస్తానని, నీటిని వృధా చేయకుండా ఉంటానని, నేను నల్ల కుళాయిలను ఉపయోగించిన తర్వాత బందు చేస్తానని మరియు నా వాహనాన్ని కడగడానికి బదులుగా తూడ్చు కోవడానికి , ఇష్టపడతానని చెత్త డబ్బాలో తప్ప మరెక్కడా చెత్తను వేయనని,నేను ఆహారాన్ని వృధా చేయకుండా ఉంటానని, స్థానిక ఆహార పదార్థాలను తింటూ ప్యాకేజ్ ఫుల్ వీలైనంత తక్కువగా తీసుకుంటానని, షాపింగ్ చేసేటప్పుడు నేను ఎల్లప్పుడూ బట్టల సంచి క్లాత్ బ్యాగ్ ను తీసుకువెళ్తానని, మరియు ప్లాస్టిక్ సంచులను ఉపయోగించు కుంటానని, మొక్కలను నాటి చెట్లను సంరక్షిస్తానని,ఈ పద్ధతులన్నీ నా చుట్టుపక్కల వారికి నేర్పుతానని, ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సారంగం డాక్టర్ లక్ష్మీనారాయణ, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ ఈ ఓ రామకృష్ణ, గీతా, శారద,డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, డి డి ఎం సోమిత్,రాజ్ కుమార్, కంప్యూటర్ అరుణ్, నీలిమ శ్వేత,సూపరిండెంట్ వాణి, జూనియర్ అసిస్టెంట్లు,సీనియర్ అసిస్టెంట్లు, డిపిఎం నీలోహనహాఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలి




**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, తిరుపతి**

శాయంపేట, డిసెంబర్ 3, ( సూర్య న్యూస్ ) : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ)జిల్లా కార్యదర్శి డి.తిరుపతి ఆరోపించారు. మంగళవారం మండలం కేంద్రంలో డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కాకపోవడంతో అనేక మండలాల్లో ఇన్చార్జి అధికారులు పాలనను కొనసాగుతున్నారని అన్నరు. ఒక్కొక్క ప్రభుత్వ ఉద్యోగికి రెండు చోట్ల బాధ్యతలు అప్పగించడం వలన పనులు సక్రమంగా జరగడం లేదన్నారు. నూతన జిల్లాల ఏర్పాటు,మండలాల ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం, ఉద్యోగాల భర్తీ ని మాత్రం విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అయినా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. చాలా ఏండ్ల నుంచి పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ గురించి ప్రభుత్వం ఆలోచించాలని కోరారు.

ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని, పెంచిన మెస్, కాస్మెటిక్ ఛార్జీలను చూపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో, గురుకులాలలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, నాయకులు బి. వరుణ్, ఎండి, అయాన్, ఖలీల్, హరీష్, విజయ్, మనోజ్, భరత్, పాల్గొన్నారు.

**మండల డివైఎఫ్ఐ కమిటీ ఎన్నిక**

భారత ప్రజాతంత్ర యువజన (డివైఎఫ్ఐ) శాయంపేట కమిటీ అధ్యక్షులుగా బి. వరుణ్, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఆయాన్, సహాయ కార్యదర్శులుగా పి.విజయ్, ఎల్ ,భరత్, ఉపాధ్యక్షులుగా ఎండి ఖలీల్, ఎస్.అరుణ్, కమిటీ సభ్యులుగా మనోజ్, హరీష్, సమీర్, కుమార్, నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి తిరుపతి తెలిపారు.

# శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ అమరవీరుల దినోత్సవంగా ప్రకటించాలి




**-తెలంగాణ ఉద్యమనాయకులు శంతన్ రామరాజు**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 03, మేజర్ న్యూస్(సూర్య):శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ అమరవీరుల దినోత్సవంగా ప్రకటించాలని తెలంగాణ ఉద్యమనాయకులు శంతన్ రామరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీకాంతాచారి 14వ. వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం నాడు స్థానిక అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పార్లమెంట్ కన్వీనర్ ధరమ్ సోత్ నారాయణ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో శంతన్ రామరాజు, న్యాయవాది దర్శనం రామకృష్ణ, గుగులోత్ రాములు నాయక్ లు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ కనకనలాడే నిప్పుని ముద్దాడిన శ్రీకాంతాచారి బలిదానాన్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు.

అయితే శ్రీకాంతాచారి లాంటి ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారులను గతప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వాపోయారు. ఉద్యమం వల్ల ఆర్థికంగా, శారీరకంగా నష్టపోయిన వారిని పక్కకు పెట్టి తెలంగాణ ద్రోహులను అందలమెక్కించిన ఘనత గత ప్రభుత్వానిదని దుయ్యబట్టారు. ప్రస్తుత ప్రభుత్వంపై ఉద్యమకారులకు సంపూర్ణ మైన విశ్వాసం ఉందని, ప్రకటించిన 250గజాల ఇంటి జాగను సత్వరమే అందించాలని కోరారు. చాలామంది ఉద్యమకారులు వయస్సుమీదపడి ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఏదేమైనా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపిన ఘనత కంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తొలిదశ మలిదశ ఉద్యమకారుడు గుంజే హన్మంతు, బంజెర వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతులు విత్తనాల ఎంపిక, కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలి.

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యం.విజయ నిర్మల

మహబూబాబాద్,డిసెంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య):-రైతులు విత్తనాల ఎంపిక మరియు కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యం. విజయ నిర్మల కొన్ని ముఖ్యమైన అంశాలను మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అందులో విత్తనాల ఎంపిక మరియు కొనుగోలు సమయంలో గమనించవలసిన ముఖ్యమైన అంశాలు, విత్తనాల ఎంపిక పంటల దిగుబడిలో కీలకమైనది. సరైన విత్తనాలను ఎంపిక చేయడం ద్వారా అధిక మరియు నాణ్యమైన దిగుబడిని పొందవచ్చు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో ఈ కింది విషయాలను గుర్తుపెట్టుకోవాలి.

పంటకు అనుగుణంగా ఎంపిక: మీ భూమి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉండే పంట రకాలను మాత్రమే ఎంచుకోండి.

పంట రకంహౌఆధారంగా ఎంపిక: మీరు ఎంచుకునే విత్తనాలు మీ పంట రకానికి అనుగుణంగా ఉండాలి. ఉదాహరణకు:

నీటి వనరులు తక్కువగా ఉండే ప్రాంతాల్లో నీటి ఎద్దడిని తట్టుకునే రకాలను మరియు తక్కువ నీటితో ఎదిగే రకాలను ఎంపిక చేయండి.

ఎక్కువ వర్షపాతం ప్రాంతాల్లో నీరు ఎక్కువ కాలం పొలంలో నిలిచి ఉంటుంది. ఇటు వంటి పరిస్థితిని తట్టుకునే రకాలను తడిని తట్టుకునే రకాలను ఎంచుకోండి.

తాజా విత్తనాలు: పాత విత్తనాల కంటే తాజా గత పంటకాలం లో ఉత్పత్తి చేసిన విత్తనాలను కొనుగోలు చేయడం ఉత్తమం.తెగుళ్లను మరియు పురుగులను తట్టుకునే రకాలను ఎంపిక చేసుకోవాలి.

**రోగనిరోధకత:**

రోగనిరోధకత శక్తి కలిగిన విత్తనాలను ఉపయోగించడం ద్వారా పంటలకు రోగాల నుండి రక్షణ కల్పించవచ్చు.

**అధిక దిగుబడి రకం:** అధిక దిగుబడిని అందించే రకాలను ఎంపిక చేయడం ద్వారా లాభాలను పెంచుకోవచ్చు.

**విత్తన నమూనా పరీక్ష:** పంట విత్తుకునే ముందు కొనుగోలు చేసిన విత్తనాల నుండి కొన్నింటిని తీసుకుని మొలక శాతం కోసం పరీక్షించుకోవాలి.

మార్కెట్ డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని అధికంగా అమ్మకాల అవకాశాలు ఉన్న పంట రకాలను ఎంచుకోండి. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి.

నిర్ణీత ఫార్మాట్ లో ఉన్న బిల్లు (రసీదు) అనగా దుకాణదారుని అడ్రస్, పేరు, సీడ్ లైసెన్స్ నంబరు, జిఎస్టి నంబరు మొదలగునవి ఉన్న రసీదును మాత్రమే రసీదుగా అంగీకరించాలి.

గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదు.విత్తన కొనుగోలు బిల్లులో కొనుగోలు చేసిన విత్తనాల వివరాలు అనగా పంట పేరు, రకము, తయారు దారి పేరు, లాటు నెంబర్ మరియు గడువు తేదీ తప్పనిసరిగా సరి చూసుకోవాలి.విత్తన కొనుగోలు బిల్లులో అమ్మకం దారు సంతకము మరియు కొనుగోలు దారు సంతకం తప్పని సరిగా ఉండాలి. విత్తన కొనుగోలు బిల్లు మరియు విత్తన ప్యాకెట్లను పంట కాలం ముగిసి పంట చేతికి వచ్చేవరకు భద్ర పరుచుకోవాలి. లూజుగా ఉన్న సంచులు మరియు పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు.

**ప్యాకింగ్, గడువు తేదీ :** గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనరాదు. ప్యాకింగ్ తేదీ మరియు గడువు తేదీని సరి చూసుకోవాలి.

కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ సంచి డబ్బాలపై సీలు ఉందా లేదా అని సరిచూసుకోవాలి. విత్తన పాకెట్లపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలి. రైతు కొనుగోలు చేసే సమయం లో మీరు కొనదలచిన రకం/ వంగడం/ హైబ్రిడ్ యొక్క లక్షణాలను డీలర్ దగ్గర తెలుసుకొని, ఏదైనా పంప్లేట్ లాంటివి అడిగి తీసుకోవడం వలన కొంత వరకు క్షేత్ర స్థాయి ఇబ్బందులను ఎదుర్కొనవచ్చు

# క్రీడల తో మానసికోల్లాసం



### జిల్లా ఇంటర్ విద్యాధికారి

### ఏవీవీ కళాశాల లో ప్రజాపాలన విజయోత్సవాలు

వరంగల్ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య)ఏవీవీ జూనియర్ కళాశాల లో ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిన షెడ్యూల్ ప్రకారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేట్ కళాశాల లలో పలు క్రీడాంశాల పై పోటీలు నిర్వహించి ప్రజాపాలనా సంబరాలు జరుపుకున్నారు. మంగళ వారం

ఘనంగా జరిగిన.ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఇంటర్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థు లలో ఉత్సాహాన్ని పెంచారు. వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడాపోటీల ను ప్రారంభించారు. క్రీడాకారుల ను ప్రోత్సహిస్తూ పిల్లలు ఆటపాటల తో పాటు పలు క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనాలని, సెల్ పోన్ లో ఆటలు ఆడి గెలవడం కన్నా, భౌతికంగా ఆటలాడి తే శారీరిక దృఢత్వం తో పాటు మంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించవచ్చని అన్నారు. ఆటపాటల తో పాటు విద్యార్థుల లో మానసిక స్థైర్యాన్ని పెంపొందించడానికి టెలీ మానస్, ఆంటీ డ్రగ్స్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ భుజంగరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్, సైకాలజిస్ట్ డాక్టర్ బరుపాటి గోపి, అధ్యాపకులు అనిత, శ్రీనివాసరావు, సంజీవ, శ్రీనివాస్, నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దు



### ప్రిన్సిపాల్ బానోత్ వెంకన్న.

కొత్తగూడ డిసెంబర్ 3 (మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ బానోత్ వెంకన్న అన్నారు, మంగళవారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ వెంకన్న అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ వెంకన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందని కొంతమంది తాత్కాలిక ఆనందం కోసం లేదా సహచర్ల ప్రభావం వల్ల డ్రగ్స్ కు అలవాటు పడడం చాలా బాధాకరమని డ్రగ్స్ కు అలవాటు పడితే తల్లిదండ్రుల మాటలు వినే పరిస్థితి ఉండదని డ్రగ్స్ కోసం నేరాలు చేయడానికి కూడా వెనుకాడరని యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే విచక్షణను కోల్పోతారని కాబట్టి యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని యువత మంచి లక్షణాలను అలవర్చుకొని మంచి పౌరులుగా ఎదగాలని ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడినా డ్రగ్స్ విక్రయిస్తున్న కొనుగోలు చేస్తున్నా మాకు సమాచారాన్ని అందించాలని ఆయన అన్నారు,అనంతరం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కీర్తి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తోటి స్నేహితులు మత్తు పదార్థాలు సేవిస్తున్నాడని మీరు కూడా మత్తు పదార్థాలకు బానిసలుగా మారి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తమ తోటి స్నేహితులలో ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడితే మాకు సమాచారాన్ని అందించాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కొర్ర పడతయ్యా, అరుణ్ ప్రభాత్,శ్రీనివాస్,రవి,నాగరాజు, అశోక్,గౌస్, కుసుమ,సంధ్య, అధ్యాపకేతరబృందంజానీమియా,జ్యోతి,శివప్రసాద్,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన తహసిల్దార్ నాగరాజు

## విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలను తెలుసుకున్న తహసిల్దార్





పరకాల రూరల్ డిసెంబర్ 3 మేజర్ న్యూస్:నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను నడికుడ మండల తహసిల్దార్ మరియు మండల మధ్యాహ్న భోజన స్పెషల్ ఆఫీసర్ నాగరాజుచర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల వంటగదిని, విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా విద్యార్థులకు వడ్డించారు. విద్యార్థులతో మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమా ప్రధానోపాధ్యాయులు వచ్చే సుదర్శన్ తో కూర్చొని భోజనం కూడా చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహకురాలకు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. తర్వాత పాఠశాల ప్రాంగణంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి వారి యొక్క మధ్యాహ్న భోజనాన్ని కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, కంచ రాజకుమార్, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి,నందిపాటి సంధ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, ఐ ఆర్ పి రమేష్ మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు సరోజన, రమ అంగన్వాడి ఆయాలు అరుణ, సుశీల పాల్గొన్నారు.

## ప్రజా పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా

## విద్యార్థులు భారీ ర్యాలీ






మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 03, మేజర్ న్యూస్(సూర్య):ప్రజా పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ అనంతరం స్థానిక మదర్ తెరిసా సెంటర్లో మానవహారం కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, సూర్ణపు సోమయ్య డి ఈ ఉపేందర్ ఏ ఈ కుమార్ మున్సిపల్ ఉద్యోగులు విద్యార్థులు పాల్గొన్నారు,, కార్యక్రమంలో పెరుగు కుమార్ రేష పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రవణ్ వంకాయలపాటి చిరంజీవి జలగం ప్రవీణ్ డి రమేష్ తదితరులు ఉన్నారు

## కేజీబీవీని సందర్శించిన జెడ్పీ సీఈవో





తరిగొప్పుల నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండల కేంద్రంలోని కేజీబీవీని జనగామ జిల్లా జెడ్పి సీఈవో మంగళవారం రోజున సందర్శించారు అనంతరం హాస్టల్లో వంటగదిని విద్యార్థులు హాజరు పట్టికను మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలను తెలుసుకున్నారు పాఠశాలకు ఇంకా ఏమైనా అసంపూర్తిగా పనులు ఉన్నాయా అని ఉపాధ్యాయులను అడగగా హాస్టల్స్ చుట్టూ ప్రహరీ గోడ మంచినీటి ఆరో ప్లాంటు అనే అంశాలను సీఈఓ దృష్టికి తీసుకెళ్లారు విద్యార్థులకు అన్ని రకాల వసతులు అనుకూలంగా ఉన్నాయా లేక ఇంకేమైన ఇబ్బందులు ఉన్నాయా అని హాస్టల్ మొత్తం పరిశీలించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగేశ్వర చారి ఎంఎన్ఓ జానకి పంచాయతి కార్యదర్శి భాగ్యలక్ష్మి మహాలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానవ తప్పిదాలతోనే అగ్ని ప్రమాదాలు

### అటవీ ప్రమాదాలతో జీవపరిణామ వ్యవస్థకు భంగం

### కొత్తగూడ రేంజ్ అధికారి వజహత్






కొత్తగూడ, డిసెంబర్ 03 (మేజర్ న్యూస్ (సూర్య)మానవ తప్పిదాలతోనే అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, దీంతో జీవపరిణామ వ్యవస్థకు భంగం కలిగే ప్రమాదం ఉన్నదని కొత్తగూడ ఎఫ్ఆర్ఓ వజహత్ పేర్కొన్నారు. అగ్నిప్రమాదాలు-నివారణ చర్యలు-వినియోగించే పరికరాలు' అనే అంశంపై మంగళవారం నాడు మూస్మి,కర్నగండి,రంగప్ప గూడెం ,పుణుగోడ్ల, గ్రామాలలో బీట్ ఆఫీసర్లు నరేష్,రవి కుమార్,రమేష్ లా ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ వజహత్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలతో కర్బన ఉద్గారాలు గాలిలో కలిసి మార్పులు చోటుచేసుకుంటాయని పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు నివారణకు కట్టుదిట్ట చర్యలు చేపట్టినట్లు, అటవీ ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని ఆయన కోరారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు చెలరేగితే చెట్లకు, వన్యప్రాణులకు ముప్పు ఉంటుందని, ఎఫ్ఆర్ఓ అన్నారు. అడవుల్లో నిప్పు పెట్టడం వల్ల చెట్లు, వన్యప్రాణులు చనిపోయే ప్రమాదం ఉందని, వాటికి దూరంగా ఉండాలన్నారు. అడవులలోకి వెళ్ళినప్పుడు చుట్టాలు సిగరెట్ బీడీ అగ్గిపెట్టెలు వాడకూడదన్నారు. వాటిని అటవీలో నిషేధించామన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రమేష్,రవి కుమార్,నరేష్,రమేష్ లు తదితరులు పాల్గొన్నారు..

## మెగా హెల్త్ క్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి





### 95 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

పరకాల రూరల్ డిసెంబర్ 3 మేజర్ న్యూస్:ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా పరకాల పట్టణ కేంద్రంలోని పాత మున్సిపాలిటీ క్వాటర్స్ ప్రాంతంలో మెగా హెల్త్ క్యాంప్ మండల మెడికల్ ఆఫీసర్ స్వాతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై హెల్త్ క్యాంప్ ప్రారంభించారు. అనంతరం బిపి, షుగర్ పరీక్షలు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేయించుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. పరకాల పట్టణ కేంద్రంలోని 95 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కరోనా కష్టకాలంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని, తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులను నిర్వర్తించిన తీరు మరువలేనిది అన్నారు. పట్టణంలో వాడలు వీధులు పరిశుభ్రంగా ఉంచేందుకు పరిశుద్ధ కార్మికుల సేవలను అందిస్తున్నారని, ప్రజా ఆరోగ్యంలో ప్రారంభించే సేవలు మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు , డాక్టర్ అన్యుహ వంశీ మరియు వైద్య సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యల ను పరిష్కరించాలి



వరంగల్ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్యపంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని, గజ్జెల రామ్ కిషన్ టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ ఆధ్వర్యం లో గ్రామపంచాయతీ లలో కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యల లో ప్రధాన సమస్యలు, నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన జేపి ఎస్ లను రెగ్యులరైజేషన్ చేయుటకు,ఒపీస్ ల జీతాలు ఏజెన్సీ ద్వారా కాకుండా ప్రభుత్వం ద్వారా జీతాలు చెల్లించాలని, అర్హులైన ఓ పి ఎస్ ల ను జేపీఎస్ లగా కన్వర్షన్ చేయాలని, గ్రామ పంచాయతీల లో గత 15 నెలలుగా పెండింగ్ లో ఉన్న చెక్కులను విడుదల చేయుటకు, గ్రామ పంచాయతీల నిర్వహణకు ప్రభుత్వం తరపున నిధులు కేటాయించాలని కోరడం జరిగినది. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తానని, ఉద్యోగులు గా తమ కర్తవ్యాన్ని నెరవేర్చాలని వారన్నారు. ఈ కార్యక్రమం లో టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, పంచాయతీ కార్యదర్శుల జిల్లా కార్యదర్శి దయ్యాల సదానందం,తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అసోసియేట్ అధ్యక్షులు కల్లేపు సదానందం, టిఎన్జి ఓస్ జిల్లా నాయకులు రామకృష్ణ, గణేష్, పంచాయతీ కార్యదర్శులు సంఘ%శీ% నాయకులు కిరణ్, రాజు, విజేందర్, వీరేష్, సురేష్, అనిల్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### రాష్ట్ర విద్యా కమిటీ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు





గూడూరు డిసెంబర్ 3 మేజర్ న్యూస్ ( సూర్య ): విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు అన్నారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యావ్యవస్థలో సంస్కరణలను తీసుకురావడానికి రిటైర్డ్ ఐఏఎస్ శ్రీ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు మంగళవారం మండలంలోని జ్యోతిబాపూలే బాలికల గురుకులం, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం, ఎస్సీ బాలికల హాస్టల్ల ను సందర్శించారు ఈ సందర్భంగా విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు పాఠశాలల్లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులు వంటగది డైనింగ్ హాల్. బాత్రూమ్స్, డార్మిటరీ రూమ్స్, అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పిల్లల ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్ని రకాల ప్రమాణాలను పాటించాలని ఎక్స్పైరీ డేట్ ను పరిశీలించి మాత్రమే వంట సామానులను స్వీకరించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం అయి వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. వారి జీవితంలో ఏమవుతారు ఇప్పటి నుండే ఒక అంబిషన్ ఏర్పాటు చేసుకోవాలని దాన్ని సాధించే విధంగా ప్రయత్నం కొనసాగించాలని గమ్యాన్ని చేరేవరకు అలుపెరగకుండా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని నాణ్యమైన విద్యను అందించడంలో అధికారులు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ సందర్శించి విద్యార్థులతో పాటు భోజనం చేసి వంట చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రిన్సిపాల్కు వంట సిబ్బందికి తెలియజేశారువీరి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి పదో తరగతి విద్యార్థుల కోసం ఉపయోగిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ ని తెలియజేస్తూ అందరూ కూడా 10/10 సాధించే విధంగా కృషి చేయాలని మెనూ ఫాలో అవుతూ విద్యార్థులకు పుష్టికరమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఆర్డీవో , బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారి నరసింహ స్వామి, ఎస్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సైదానాయక్ , మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ అజాద్ జె సి డిఓ విజయ కుమారి , మండల విద్యాశాఖ అధికారులు,ఎస్సీ హాస్టల్ వార్డెన్ రజనీ దేవి, కేజీబీవీ ప్రత్యేక అధికారి సునీత, జ్యోతిబా పూలే గురుకులం ప్రిన్సిపల్ రాధిక, సీఆర్పీలు పాల్గొన్నారు.

# సమ్మెకు దిగిన గుమాస్తాలు దిగివచ్చిన వ్యాపారులు





### నిర్వహించిన చర్చలు

### చర్చలు సఫలం

### యధావిధిగా విధులు నిర్వహించిన గుమాస్తాలు

కేసముద్రం,డిసెంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య): గుమాస్తాలు సమ్మెకు దిగగా.. వ్యాపారులు దిగివచ్చి గుమస్తాలతో చర్చలు నిర్వహించారు. చర్చలు సఫలం కాగా గుమస్తాలు యధావిధిగా విధులు నిర్వహించారు. గుమస్తా సంఘం ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం... కేసముద్రం గుమాస్తాల సంఘం జీతభత్యాలు పెరుగుటకు చాంబర్ ఆఫ్ కామర్స్ వారికి నవంబర్ 5వ తేదీన లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు.గుమస్తాల తో కలిసి గుమస్తాల సంఘం ప్రతినిధులు లిఖిత పూర్వకంగా అందజేసిన డిమాండ్లతో కూడిన వినతి పత్రానికి 15 రోజులైనా వ్యాపారస్తులు స్పందించకపోవడం వలన గుమస్తాలు నవంబర్ 28వ తేదీన సమ్మె నోటీస్ అందజేశారు. డిసెంబర్ 2వ లేదా ఆపైన ఎప్పుడైనా సమ్మెకు పోగలమని సమ్మె నోటీస్ అందజేశారు. గుమస్తాలు సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ వారు చాంబర్ ఆఫ్ కామర్స్ వారిని గుమస్తాల ప్రతినిధులను కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ సమక్షంలో నవంబర్ 30వ తేదీన చర్చలు జరిపి వ్యాపారస్తుడు ఖరీదు చేసిన ప్రతి బస్తాకు ఇంతకు ముందు ఇచ్చిన దానిమీద 70 పైసలు రేటు పెంపుదలకు ఇరుపక్షాలు అంగీకరించనైనది.ఐతే కొంతమంది వ్యాపారస్తులు మీరు చేసిన తీర్మానాన్ని మేము అంగీకరించమని తెలపడంతో సోమవారం మార్కెట్లో ఎవరైతే వ్యాపారులు ధరల పెంపుదలను అంగీకరించ లేదో ఆ కంపెనీకి సంబంధించిన గుమస్తాలు విధులను బహిష్కరించా రు.ఎవరైతే అంగీకరించి 70 పైసలు అదనంగా ఇచ్చినారో సదరు వ్యాపారస్తులకు సంబంధించిన గుమస్తాలు విధులకు హాజరయ్యారు. ధరల పెంపుదలను అంగీకరించని వ్యాపార స్తులు అంగీకరించిన వ్యాపారస్తుల మీద ఒత్తిడి తెచ్చి మీరు కూడా ఇవ్వకూడదు అని చెప్పడంతో వారు సైతం కొంతమంది వ్యాపారులు పెంచిన ధరలు ఇవ్వడం లేదని తాము సైతం ఇవ్వమని అనడంతో మంగళవారం గుమస్తాలు మెరుపు సమ్మెకు దిగారు. దీనితో మార్కెట్లో రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న విషయం తెలుసుకున్న మార్కెట్ పాలకవర్గం,ఎస్ఐ జోక్యం చేసుకొని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, గుమస్తాల సంఘం ప్రతినిధులతో చర్చించి ధరల పెంపుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గుమస్తాలు యధావిధిగా విధులకు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో గుమస్తాల సంఘం అధ్యక్షులు సోమేశ్వర్, గౌరవ అధ్యక్షులు ముత్యాల శివకుమార్, గుమాస్తాల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి బండ రాజ్ కుమార్ తోపాటు వివిధ మిల్లులు ట్రేడింగ్ కంపెనీలకు చెందిన గుమస్తాలు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బంది మడికొండ ప్రమోద్‌ను సన్మానించిన ఎమ్మెల్యే రేవూరి





పరకాల రూరల్ డిసెంబర్ 3 మేజర్ న్యూస్:పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల పారిశుధ్య కార్మికుల పనితీరును ప్రశంసిస్తూ వారి సేవలు మరువలేనివి అని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారిని ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది. దానిలో భాగంగా పారిశుద్ధ్య సిబ్బంది మడికొండ ప్రమోదును ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సర్వతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పరకాల మున్సిపాలిటీ సిబ్బంది పనితీరును చాల బాగుందని మెచ్చుకున్నారు. ఇదేవిధంగా నిత్యం పనిచేస్తూ పరకాల ను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు..అనునిత్యం సిబ్బంది కష్ట సుఖాల్లో తోడుగా ఉంటానని తెలిపారు..ఈ సందర్భంగా మడికొండ ప్రమోద్ మాట్లాడుతు మున్సిపాలిటీ సిబ్బంది పనితీరును ఎమ్మెల్యే రేవూరి గుర్తించి ప్రశంసించడం చాల సంతోషంగా ఉందని అన్నారు. వారి ప్రోత్సాహంతో మరింత మెరుగుగా పనిచేసి పరకాల పట్టణాన్ని సకాలంలో పరిశుభ్రంగా ఉంచాడానికి శాయశక్తులా కష్టపడి పనిచేస్తామని సిబ్బంది తరుపున తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ సిబ్బంది తరుపున పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి గాకి హృదయ పూర్వక కృత్ఞతలు తెలిపారు.

# అప్పులను అధిగమిస్తూ అభివృద్ధికి పునాది వేస్తున్నాం - దొంతి





- గతంలో అప్పుల కుప్పగా రాష్ట్రం
- ప్రధాన కారణం పదేండ్ల బి ఆర్ ఎస్ పాలనే
- అప్పులను అధిగమిస్తూ అభివృద్ధి
- ప్రజాపాలన విజయోత్సవ సభ లో ఎమ్మెల్యే

నర్సంపేట, డిసెంబర్ 3,సూర్య మేజర్ న్యూస్:ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చిన పాపం బి ఆర్ ఎస్ పార్టీకి చెందుతుందని అన్నారు.ప్రజాపాలన విజయోత్సవ సభ పట్టణ కేంద్రంలో ఉన్న పురపాలక కార్యాలయం లో జరగగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గృహజ్యోతి,మహాలక్ష్మి, ఉచిత గ్యాస్,రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ,సన్న వడ్లకు 500 రూపాయలు మద్దతు ధర అందిస్తున్నట్లు తెలిపారు. 22 శాతం ఉన్న నిరుద్యోగాన్ని 18 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని,ఇందిరమ్మ పాలన అని అన్నారు.అతి త్వరలో రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు,ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తామని అంటూ,గత ప్రభుత్వం పట్టించుకోలేదని,ఆరున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి, ప్రజలకు మాత్రం తెలంగాణ సంపన్న రాష్ట్రమంటూ అబద్ధాలు చెప్పిందని,గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉండేదని అన్నారు.నేడు ఒకటో తారీకున ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని



అన్నారు. సంవత్సరకాలం పూర్తి కాకముందే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని వారి పదేళ్ల పాలనలో ఏం సాధించారో వెనకకు తిరిగి చూసుకోవాలని హితవు పలికారు.ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు దొరిలిన,కొన్ని నమోదు కాకపోయినా వాటిని పునర్ దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని నిజమైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుందని స్పష్టం చేశారు.అనంతరం మున్సిపాలిటీ సిబ్బందికి శానిటేషన్ కిడ్స్ అందించి,వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు పథకాల అమలులో కార్యాలయాల చుట్టూ తిరిగే అవకాశం ఇవ్వలేదని,మీసేవ కేంద్రాల వద్ద క్యూలు కట్టాల్సిన అవసరం రానివ్వలేదని ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుంటి రజిని,కమిషనర్ జోనా,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ విజయ్ కుమార్, పెండెం లక్ష్మి,అంజలి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులు



గూడూరు డిసెంబర్ 3 మేజర్ న్యూస్( సూర్య): మండల కేంద్రంలో గ్రామపంచాయతి పరిదిలోని చంద్రుగూడేం నివాసి నిఖార్సైన కాంగ్రెస్ నాయకుడు మహ్మద్.రహీం నానమ్మ లతీభ బి ఆకస్మికంగా మరణించగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మాజీ ఎంపీపీ సర్పంచ్ ఎన్ రమేష్లు మహమ్మద్ లతీబా బి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి వారి కుటుంబానికి అండదండలుగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఒక క్వింటా బియ్యం ఆర్థిక సహాయాన్ని అందజేశారు , ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరే కుమార్ స్వామి, టౌన్ ప్రధాన కార్యదర్శి దోమ ఉపేందర్, పత్తి వెంకన్న, గోనే శోభన్ బాబు, దోమ సతీష్,మహమ్మద్ సలీం,నబి సాబ్, కుండె కిషన్, మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ, గోపగాని యాదగిరి,మండల మల్లేష్,గళ్ళ చంటి,బండారి యుగంధర్,గొడుగు మునేష్, వాంకుడోత్ చందు,తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో 300నుండి 700గ్రాముల అదనపు తూకాలను వెంటనే ఆపాలి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్




గూడూరు డిసెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య ): కొనుగోలు కేంద్రాలలో 300 నుండి 700 గ్రాముల అదనపు తూకాలని వెంటనే ఆపాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐ కెఎంఎస్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ అన్నారు మంగళవారం రోజునగూడూరు మండల కేంద్రం తో పాటు బొద్దుగొండ, కొల్లాపురం, మచ్చర్ల లో ఐకెపి, పిఏసిఎస్, జి సి సి ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం చెప్పిన లెక్కల కంటే అదనంగా 300 గ్రాముల నుండి 700 గ్రాములు ఎక్కువ కాంట పెట్టడాన్ని వెంటనే ఆపాలని కొనుగోలు కేంద్రాలవద్ద పెట్టిన బ్యానర్లపై ఎన్ని కేజీలు కాంట వెయ్యాలనేది నిర్దిష్టంగా రాయాలని కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ధాన్యం ఆరబెట్టడానికి ధాన్యం పోసుకోవడానికి సరిపడ స్థలం లను ఎంచుకొని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని. కాంటాలు అయిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని, లారీలను అందుబాటులో ఉంచాలని, సన్నధాన్యానికే కాకుండా దొడ్డు రకం ధాన్యాన్ని కూడా 500 రూపాయల బోనస్ ను ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి బోనస్ డబ్బులు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ గూడూరు గంగారం మండలాల సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక(శ్రీశైలం,అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకెఎంఎస్ నాయకులు అద్దూరి వెంకన్న,కోట్టెం వజ్జయ్య, కాడబోయిన నరసయ్య,రామనాథం,యాకయ్య,కాడబోయిన వెంకన్న, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఉపాధ్యాయ వృత్తి ధ్యేయంగా కలలు కన్న వ్యక్తి ఉపేందర్ భావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించే తన కల చెదిరిపోయింది తన కలల తీరాన్ని చేరకముందే మృతి ఒడిలోకి చేరడం బాధాకరం భారత్ స్టడీ సర్కిల్ సభ్యులు

బయ్యారం డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): 2024 డీఎస్సీ ద్వారా నియామకం పొంది మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని పులసం వారి గుంపు, ప్రాథమిక పాఠశాల లో విధులు నిర్వహిస్తూ ఇటీవల పాఠశాలకు వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బయ్యారం మండలం గంధంపల్లి వాసి సంద్ర ఉపేందర్ రావు కుటుంబాన్ని భగత్ సింగ్ స్టడీ సర్కి ల్ రామ సభ్యులు పరామర్శించి వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ అధ్యక్షులు శ్రీ కల్లెం వీరారెడ్డి మాట్లాడుతూ,ఉపాధ్యాయ వృత్తిని ప్రేమించి ఆ ఉద్యోగాన్ని సాధించడానికి సుదీర్ఘకాలం నిరీక్షించి ఉద్యోగాన్ని సాధించి నెల రోజులైనా గడవకముందే మొదటి వేతనాన్ని పొందక ముందే రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత దురదృష్టకరమని, ఆయన సతీమణికి కారుణ్య నియామకం ద్వారా వీలైనంత త్వరగా ఉద్యోగం కల్పించాలని, కుటుంబానికి రావలసిన ఫ్యామిలీ పెన్షన్ ఇప్పించాలని ఇందుకోసం ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ఈ క్రమంలో భగత్ సింగ్ స్టడీ సర్కిల్ తన వంతు సహాయాన్ని ఆ కుటుంబానికి అందిస్తుందని తెలియజేశారు. పాఠశాల స్థాయి విద్యనభ్యసిస్తున్న పిల్లలకు ఉన్నత విద్య వరకు ఉచితంగా అందే విధంగా విద్యాశాఖాధికారులు సహకరించాలని కోరారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు సహృదయంతో స్పందించి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ తండా సదానందం కోరినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి శ్రీ కొమిరె ఉప్పలయ్య, అధ్యక్షులు శ్రీ సోమ గోవర్ధన్, సభ్యులు గొర్రె శ్రీనివాస్, కాపరబోయిన శ్రీనివాస్, వీరన్న ,నాగముని, మీరా తదితరులు పాల్గొన్నారు..

## బాధిత కుటుంబానికి కట్కూరి పరామర్శ



పరకాల రూరల్ డిసెంబర్ 3 మేజర్ న్యూస్:పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన పరకాల వ్యవసాయం మార్కెట్ డైరెక్టర్ బుడిమే రాజయ్య వారి మామ నీలం చేరాలు ఇటీవల నాడు మృతి చెందడం జరిగింది. మృతుడి ఐదవ రోజు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి మల్లారెడ్డి మాజీ సర్పంచ్ షలం రఘునారాయణ పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి మృతుడు నీలం చేరాలు చిత్రపటానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వీరు వెంట పోచారం గ్రామ కాంగ్రెస్ నాయకులు కొలేపాక చందు, కొయ్యడ సారంగం తదితరులు సంతాపంవ్యక్తం చేశారు.

## కీర్తినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



## తనిఖీ చేసిన స్థానిక కార్పొరేటర్

వరంగల్ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ 16వ డివిజన్ లోని కీర్తినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళ వారం ఆస్పత్రిని అకస్మాత్తు గా తనిఖీ చేయడం జరిగిందని, ఆసుపత్రి లో నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జేఏసీ మీటింగు ను ప్రతి 3 నెలలకు ఒక్కసారి నిర్వహించే లా వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని కోరడం జరిగినది. మందుల (ఫార్మసీ) బిల్లులు సకాలం లో రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఆసుపత్రి లో సిబ్బంది అందుబాటు లో ఉండాలని, పరిసరాల పరిశుభ్రత, పాటించాలని సిబ్బందికి తెలిపారు. పేషంట్లను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.కీర్తినగ ర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని ప్రజలు సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో కీర్తినగర్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోరుకంటి లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి మెండు కమలాకర్,మండల మహిళాధ్యక్షురాలు కొండ రాధ,ఎం ఓ అఖిల్, సి ఓ వైకుంఠం, వైద్య బృందం, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి మార్గదర్శకులు మడుపు రవీందర్



### ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ కాలేరు యాదగిరి

### విద్యార్థులకు బ్యాడ్జ్,బెల్ట్ టై ల పంపిణీ

కేసముద్రం,డిసెంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య): విశ్రాంత ఉపాధ్యాయులు మడుపు రవీందర్ పలువురికి మార్గదర్శకుడు అని మండల విద్యాశాఖ అధికారి, పెనుగొండ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి అన్నారు.మంగళవారంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండ కు చెందిన 150 మంది విద్యార్థులకు రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు మడుపు రవీందర్ సుమారు రూ.15 వేల విలువగల టై ,బాడ్జ్,బెల్ట్ లను ఉచితంగా పంపిణీ చేశారు.అదేవిధంగా విద్యార్థులకు, ఉపాధ్యా యులకు ఐ. డి కార్డ్స్ సైతం అందించారు.ఈ సందర్భంగా దాత రవీందర్ మాట్లాడుతూ..మా కన్న బిడ్డల కంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై ఉన్న మమకారంతో టై,బెల్టు, ఐ. డి కార్డ్స్ అందించినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యలతో భవిష్యత్తు నిర్మించు కోవాలని సూచించారు.ఈ సందర్భంముగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ కాలేరు యాదగిరి, ఉపాధ్యాయులు దాత రవీందర్ ను అభినందించి, కృతజ్ఞతలు తెలియచేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, పెనుగొండ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి,గ్రామ పెద్ద ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, గురునాథ రావు, వెంకటగిరి, భాస్కర్, సత్యం, శ్రీనివాసరావు, రవికుమార్, భీముడు, కిషన్,మల్లేశం,వీరేందర్, భాగ్యలక్ష్మి, సి ఆర్ పి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాది లో చేసి చూపుతున్నాం




### సమిష్టి కృషి ఫలితమే ప్రజా పాలన విజయోత్సవాలు

హనుమకొండ డిసెంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ మహానగరం లో ప్రజా ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాది విజయవంతంగా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని మందించిన క్రమం లో తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల సంబరాలు భాగంగా మంగళం వారం అర్బన్ డే సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రాంగణం నుంచి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు నిర్వహించిన 2 కే రన్ జెండా ఊపి ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తనాజీ వాకడే. కె ఎం సి నుంచి జి డబ్ల్యూ ఎం సి కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి, మున్సిపల్ కార్యాలయం లోని ఇండోర్ స్టేడియం లో బల్దియ కార్మికుల కు హెల్త్ కిట్ లను, చలికాల రక్షణ దుస్తువులను పంపిణి చేశారు.ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో రాష్ట్రంలో,హనుమకొండ జిల్లా లో వచ్చిన అభివృద్ధి మార్పును ప్రజలు గమనించాలని, పదేళ్లలుగా చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారని తెలిపారు.ఎన్నికల ప్రచారం లో భాగంగా హనుమకొండ చౌరస్త లో ఇచ్చిన హామీ మేరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ అమలు, మాస్టర్ ప్లాన్ కి నిధులను కేటాయించి ప్రజా ప్రభుత్వం యొక్క చిత్త శుద్ధిని చాటుకున్నారని పేర్కొన్నారు.ఏడాది కాలం లో ప్రజాప్రతినిధుల ప్రోత్సహం,అధికారుల సమిష్టి సహకారం తో జరిగిందని ఎమ్మెల్యే నాయిని అన్నారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు దేవరకొండ విజయ లక్ష్మీ సురేందర్, సయ్యద్ విజయశ్రీ రాజాలి, మామిండ్ల రాజు, స్థానిక నాయకులు,మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కీర్తినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన స్థానిక కార్పొరేటర్



వరంగల్ డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ 16వ డివిజన్ లోని కీర్తినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళ వారం ఆస్పత్రిని అకస్మాత్తు గా తనిఖీ చేయడం జరిగిందని, ఆసుపత్రి లో నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జేఏసీ మీటింగు ను ప్రతి 3 నెలలకు ఒక్కసారి నిర్వహించే లా వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని కోరడం జరిగినది. మందుల (ఫార్మసీ) బిల్లులు సకాలం లో రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఆసుపత్రి లో సిబ్బంది అందుబాటు లో ఉండాలని, పరిసరాల పరిశుభ్రత, పాటించాలని సిబ్బందికి తెలిపారు. పేషంట్లను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.కీర్తినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని ప్రజలు సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో కీర్తినగర్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోరుకంటి లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి మెండు కమలాకర్,మండల మహిళాధ్యక్షురాలు కొండ రాధ,ఎం ఓ అఖిల్, సి ఓ వైకుంఠం, వైద్య బృందం, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఎమ్మెల్యేను కలిసిన ఎన్టీఆర్ నగర్ మహిళా అభివృద్ధి కమిటీ



వరంగల్ టౌన్, డిసెంబర్ 0 3 ,మేజర్ న్యూస్ సూర్య, వర్ధన్నపేట నియోజకవర్గం 14 డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన మహిళ అభివృద్ధి కమిటీ మంగళవారం బాలాజీ నగర్ జంక్షన్ వద్ద పౌంటిన్ అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షురాలుగా పిట్ట సరస్వతి.ఉపాధ్యక్షురాలు.ఎండి నజీమా.బొల్లె ప్రభావతి. ప్రధాన కార్యదర్శిగా పొడి శెట్టి అన్నపూర్ణ. సహాయ కార్యదర్శిగా నరికే కవిత. ఆకుల వనజ. కోశాధికారి మారుపాటి ఎలేంద్ర. ముఖ్య సలదారులుగా సకినాల రమ. కార్యవర్గ సభ్యులు గడ్డం రాజమణి. నీరటి లత. యాదమ్మ. ప్రభావతి. లక్ష్మి ఎండి శైజాజి. ఎండి యాకుబి. భూతం రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15 నుంచి కొప్పులలో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు



## మూడు రోజులు పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు

శాయంపేట, డిసెంబర్ 3, ( సూర్య న్యూస్): శాయంపేట మండలం లోని కొప్పుల గ్రామంలో ఫిబ్రవరి 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ రామిని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు, వివిధ వర్గాలకు చెందిన పెద్దలు వేద పండితులతో మంగళవారం స్థానిక సాంబశివ దేవాలయంలో సమావేశం అయ్యారు. ఈ మేరకు బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్ఠాప, నూతన పోచమ్మ గుడి నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఫిబ్రవరి 15,16,17 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు వేదపండితులచే నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

**చురుకుగ్గా పోచమ్మ గుడి పనులు..**

గ్రామంలో కొద్ది రోజుల క్రితం చేపట్టిన పోచమ్మ గుడి నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పనులను మంగళవారం ఉత్సవ కమిటీ చైర్మన్ రామిని శ్రీనివాస్, గుడి నిర్మాణ దాతలు చిన్నాల సత్యనారాయణ, తల్లి విశాలాక్ష్మి తదితరులు పరిశీలించారు. ఆలయానికి సంబంధించి ఈ నెల8వ తేదీ ఆదివారం దర్వాజా ఎత్తే కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, గ్రామ పెద్దలు, ప్రజలు హాజరు కావాలని ఆయన కోరారు.

# ధర్మసాగర్ పోలీసులచే ఉనికిచెర్లలో కార్డెన్ సర్చ్








## కాజీపేట ఏసిపి పుప్పాల తిరుమల్

ధర్మసాగర్ డిసెంబర్ 3 (మేజర్ న్యూస్)బీ వరంగల్ సిపి, కాజీపేట ఏసిపి పుప్పాల తిరుమల సూచన మేరకు మంగళవారం ధర్మసాగర్ పోలీసులు గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత యువతీ యువకుల దేనని అన్నారు. ఈ సందర్భంగా వృక్షల గ్రామంలో 79 వేల రూపాయలు విలువచేసే మధ్యాహ్నా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 27 ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు లేని కారణంగా ఛానల్ వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి తిరుమల్ తో పాటు ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎల్కతుర్తి సీఐ రమేష్, కమలాపూర్ సీఐ హరికృష్ణ తో పాటు కాజీపేట డివిజన్లోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామానికి వైకుంఠ రథం వితరణ






**గ్రామపంచాయతీకి అందజేసిన మాజీ సర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు,పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా**

వర్ధన్నపేట,03డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య):కొత్తపల్లి గ్రామానికి గ్రామ మాజీ సర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు,పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా వైకుంఠ రథం వితరణ చేశారు.మంగళవారం వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు, పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా లు ఉపాశి రాంబాయమ్మ, కౌడగాని సోమయ్యల జ్ఞాపకార్ధం వైకుంఠ రధాన్ని తయారు చేపించి గ్రామపంచాయతీకి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా మరణించిన సమయంలో అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నారని ఉపాశి రాంబాయమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైకుంఠ రథం గ్రామపంచాయతీకి అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్థులు వీరి సేవలను కొనియాడుతూ గ్రామ ప్రజల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతూ అభినందించారు.

# పాముపూర్ లో భవన నిర్మాణ కార్మికుల ధర్నా




స్టేషన్ ఘనపూర్, డిసెంబర్3,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం పామునూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు మంగళవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభవన నిర్మాణాలకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులు తక్కువ డబ్బులకు భవనాలు నిర్మించడం వలన గ్రామస్తులు గ్రామంలోని భవన నిర్మాణ కార్మికులకు పనులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు లేకపోవడంతో దాదాపు 60 కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మేస్త్రీలకు, పెయింటర్లకు, ప్లంబర్లకు, కార్పెంటర్లకు, మార్బుల్స్ వారికి టైల్స్ వారికి వెల్డర్ లకు తదితర రంగాలకు సంబంధించి రోజువారి వేతనం తెలంగాణ రాష్ట్రంలో 900 నుండి 1000 రూపాయలు వరకు ఉంటుంది. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికులకు ఇక్కడ తీసుకువచ్చి వారికి వేతనం 600 నుండి 700 వరకు ఇస్తున్నారని పేర్కొన్నారు. అందులో బాగంగా ఇక్కడి కార్మికులకు పని ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులను తీసుకువస్తున్నారని అన్నారు.వలస కార్మికులు గ్రామం విడిచి వెళ్తేనే తమకు ఉపాధి ఉంటుందన్నారు. గ్రామస్థులు నిర్మాణ పనులు తమకి అప్పగిస్తే సమయానికి పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం మండల కోశాధికారి పొన్నగంటి బాబు,కే.వెంకటేష్,కే.ఏకాంబరచారి,పి.ఎల్లయ్య,జే.నర్సింహా,కే.రాజు,పి.బాబు,కే.కుమారస్వామి,పి.సుధాకర్,పి.ఉపేందర్,కే.శ్రీనివాస్,కే.నవీన్,బి.మల్లయ్య,కే.యాకయ్య,బి.వెంకటేష్,కే.శంకర్,కే.ఐలయ్య,బి.ధనుంజయ్,కే.యాకస్వామి,ఓర్సు రవి,ఎం.శ్రీను,కే.దాసు,కే,ఎల్లయ్య,కే.అనిల్ కుమార్,కే.ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.